


# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290



వార్త వేకువ

విలేకర్లు కావలెను.

వార్త వేకువ తెలుగు దినపత్రికకు

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో నియోజకవర్గం మరియు మండల స్థాయిలో వార్తల సేకరణ కొరకు రిపోర్టర్లు కావలెను. జర్నలిజంపై ఆసక్తిగల వారికి అవకాశం కల్పిస్తున్నాము. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించవచ్చును.

సెల్ - 9133444314



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : అవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 102 వెల : 4 పేజీలు : 08 సోమవారం 10 - 08 - 2026


## హైదరాబాద్‌లో 40 లక్షల

# ఓట్లు గల్లంతు?



- ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!
- హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం
- ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 09 :** రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, - మిగతా 2 లో



## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు.. విద్యార్థుల నిరసన!

- నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ సూర్యకాంత్‌ను పిలవొద్దని విద్యార్థుల డిమాండ్
- దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి యాజమాన్యానికి లేఖ అందజేశారు
- నీట్ నిరసనలపై సీజేఐ చేసిన వ్యాఖ్యలే అభ్యంతరాలకు కారణంగా వెల్లడి
- ఇటీవలే ముంబై టిస్‌లోనూ ఇదే తరహా నిరసనలతో స్నాతకోత్సవం వాయిదా

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 09 :** హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ - మిగతా 2 లో

## రుద్రమదేవి నుంచి శ్రీకృష్ణదేవరాయల వరకు



- బోనాల పండుగకు వేల ఏళ్ల చరిత్ర!
- కాకతీయ రాణి రుద్రమదేవి బోనం సమర్పించినట్లు ఆధారాలు
- 1516లోనే బోనాలపై పన్ను రద్దు చేస్తూ శ్రీకృష్ణదేవరాయల శాసనం
- ప్లేగు వ్యాధి కంటే ముందే బోనాలు ఉన్నాయని రుజువు చేస్తున్న పరిశోధనలు
- కుతుబ్ షాహీల కాలం నుంచీ గోల్కొండలో నిరంతరాయంగా ఉత్సవాలు

**వార్త వేకువ , హైదరాబాద్, ఆగస్టు 09 :** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ చరిత్ర నిన్నమొన్నటిది కాదని, దానికి వేల ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఉందని చారిత్రక ఆధారాలు వెల్లడిస్తున్నాయి. 1816లో హైదరాబాద్‌లో ప్లేగు వ్యాధి - మిగతా 2 లో

## ఏదో ఒకరోజు అమిత్ షా సమాధానం చెప్పక తప్పదు



- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని తప్పుపట్టిన రాహుల్
- విద్యార్థుల ప్రతిధ్వని కార్యక్రమంలో ఓ విద్యార్థి ఆవేదనను పంచుకున్న కాంగ్రెస్ అగ్రనేత

**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 09 :** నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసుల దాడి ఘటనకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. అమిత్ షా ఏదో ఒకరోజు సమాధానం చెప్పక తప్పదన్నారు. ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పటానికి బదులు వారినే క్షమిస్తున్నానని ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన ‘ఛాత్రోంకీ గూంజ్’ (విద్యార్థుల ప్రతిధ్వని) కార్యక్రమంలో ఓ విద్యార్థి తనతో పంచుకున్న ఆవేదనను రాహుల్ ‘ఎక్స్’ ద్వారా ఆదివారం పంచుకున్నారు. ఉన్న భూమి అమ్మి, అదీ చాలక అప్పులు చేసి మరీ పరీక్షకు సిద్ధమైతే చివరికి దక్కిందేమీ లేదని బాధిత విద్యార్థి వాపోయినట్లు రాహుల్ చెప్పారు. - మిగతా 2 లో

## ట్రంప్ కొత్త హెయిర్‌స్టైల్‌పై రచ్చ.. సోషల్ మీడియాలో మీమ్స్ వెల్లువ!



- లాస్ వెగాస్‌లో కొత్త హెయిర్‌స్టైల్‌తో కనిపించిన డొనాల్డ్ ట్రంప్
- ఆయన జుట్టుపై సోషల్ మీడియాలో మీమ్స్, జోకులు వైరల్
- ట్రంప్ లుక్‌పై ఆయన సోదరుడి కుమార్తె మేరీ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- చిత్తవైకల్యంతో బాధపడిన తన తండ్రిని ట్రంప్ గుర్తుచేశారని వ్యాఖ్య
- ట్రంప్ జుట్టుపై ఏఐ జనరేటెడ్ వీడియో కూడా ఆన్‌లైన్‌లో హల్‌చల్

**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 09 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన హెయిర్‌స్టైల్‌తో వార్తల్లో నిలిచారు. ఇటీవల లాస్ వెగాస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన సరికొత్త లుక్‌తో కనిపించారు. గతంలో కంటే భిన్నంగా, మరింత ఒత్తుగా, బంగారు రంగులో మెరిసిపోతున్న ఆయన జుట్టు అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆయన తన - మిగతా 2 లో




## బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా

# పెరిగిన గిరాకీ

- కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!
- ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్‌కు అంతర్జాతీయంగా భారీ డిమాండ్
- పాక్ వద్ద ఉన్న చైనా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను విజయవంతంగా ఛేదించిన క్షిపణి
- వియత్నాం, ఇండోనేషియాతో వందల మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా దేశంలోని నాలుగు కేంద్రాల్లో ఉత్పత్తి వేగవంతం

**వార్త వేకువ ,ఢిల్లీ, ఆగస్టు 09 :** భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా గిరాకీ అమాంతం పెరిగింది. ముఖ్యంగా, ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం, విధ్వంసక శక్తి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆపరేషన్ తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు పలు దేశాలు తీవ్ర ఆసక్తి చూపుతుండగా, ఇప్పటికే - మిగతా 2 లో



## ఐక్యతే మన బలం
## క్విట్ ఇండియా స్ఫూర్తిపై పవన్ ట్వీట్

- క్విట్ ఇండియా ఉద్యమాన్ని స్మరించుకున్న పవన్ కల్యాణ్
- స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు
- సిసలైన భారతావని నిర్మాణమే వారికిచ్చే గౌరవమన్న పవన్
- ఐక్యత, సమష్టి సంకల్పమే దేశ నిజమైన బలమని వ్యాఖ్య

**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 09 :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆ మహోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళు లర్పించారు. శనివారం ఆయన ‘ఎక్స్’ వేదికగా ఈ మేరకు తన సందేశాన్ని పంచుకున్నారు. దేశ - మిగతా 2 లో



## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

- ఆక్టోపస్ బిల్డింగ్ వరకు క్యూలైన్లు
- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల భారీ రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి బయటకు చేరిన క్యూలైన్లు
- గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఆక్టోపస్ భవనం వరకు బారులు
- సర్వదర్శనానికి 20 నుంచి 24 గంటల నిరీక్షణ

**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 09 :** తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు బయటకు విస్తరించాయి. - మిగతా 2 లో

## జాతీయ జెండాతో పాటు

# మీ అజెండా ఉండాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- విజయవాడలో కార్యక్రమం... హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు
- జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా
- అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్
- ద్రౌపది ముర్ము స్ఫూర్తితో ఎదిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు ం కావాలని యువతకు ఉద్బోధ



**వార్త వేకువ , అమరావతి, ఆగస్టు 09 :** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రబాబు అన్నారు. ఆమె స్ఫూర్తితో గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. జాతీయ జెండాతో పాటు మీ అజెండా - మిగతా 2 లో

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
సోమవారం 10 - 08 - 2026

# సంపాదకీయం

## సముచిత తీర్పు



రోజూ ఐదువందలకు పైగా రోడ్డు ప్రమాదాలు జరిగే ఈ దేశంలో, యాభైఆరుశాతం వాహనాలు ఇన్సూరెన్స్ లేకుండా రోడ్లమీద యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇవన్నీ సక్రమంగా రిజిస్టరై, రికార్డుల్లో ఫిట్‌గా ఉన్నవే. ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలవారికి ఒక్కరూపాయి కూడా దక్కకుండా చేస్తున్న ఈ స్థితిని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించి, కొన్ని సూచనలు చేయడం బాగుంది. వాహనదారులు మోటారువాహనాల చట్టంలోని అత్యంత కీలకమైన నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే, వాటిని కచ్చితంగా అమలు చేయించడంలో అధికారులు విఫలమవుతున్న తరుణంలో, పెట్రోల్ బంకుల దగ్గరే ఈ స్థితిని సరిదిద్దాలన్నది సుప్రీంకోర్టు ఆలోచన. ఇన్సూరెన్స్ లేని వాహనాలకు పెట్రోల్ బంకుల దగ్గర చమురు నిరాకరించే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలుచేయమని కేంద్రానికి కోర్టు చేసిన సూచన బాగుంది.ఇన్సూరెన్స్ సమస్యను తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు, ప్రమాదాల నివారణ మీద అధికదృష్టి పెట్టి, ప్రభుత్వాలను నిలదీసివుంటే మరింత బాగుండేదన్నది వేరే సంగతి. కానీ, మొత్తం రోడ్డుప్రమాదాల్లో దాదాపు నాలుగోవంతు ఇన్సూరెన్స్ లేని వాహనాలవల్లనే జరుగుతున్నాయి. బీమా ఉల్లంఘన మోటార్ వాహనాల చట్టంలోని అతికీలకమైన 146వ నిబంధన అసలు లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేని వాహనాన్ని నడుపుతున్నవారికి పెనాల్టీలతో పాటు, జైలుశిక్ష కూడా విధించాలని చట్టం చెబుతూంటే, దానిని ఉల్లంఘించి వాహనాన్ని నడిపి యాక్సిడెంట్లు చేయడం ద్వారా వాహనదారులు ఎదుటివారికి తీవ్ర అన్యాయం చేస్తున్నారు. వాహన ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలవారికి సత్వరమే పెద్దమొత్తంలో దక్కాల్సిన నష్ట పరిహారాన్ని దూరం చేస్తున్నారు. ఏళ్ళతరబడి న్యాయపోరాటాలు చేసినా ఫలితం దక్కని స్థితి బాధితులకు ఏర్పడుతోంది. బంకుల్లో పెట్రోల్ పోయడం మానేస్తే, ఇన్సూరెన్స్‌లేని వాహనాలను సులువుగా గుర్తించడమే కాక, వాహన యజమానికి కూడా తాను చెల్లుబాటయ్యే బీమా లేకుండానే వాహనాన్ని నడుపుతున్న విషయం తెలియచెప్పడం అవుతుందని కోర్టు అంటోంది. ఇలా గుర్తుచేయడం బాగున్నది కానీ, తాను ఇన్సూరెన్స్ లేని వాహనం నడుపుతున్నానని అత్యధికశాతం యజమానులకు తెలియదనుకోలేం. కోర్టు సూచనలు కచ్చితంగా అమలై, బంకుల్లో పెట్రోల్ పోయడం ఆగిన పక్షంలో తప్పనిసరిగా ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసేవారి సంఖ్య హెచ్చుగా ఉంటుందన్నది వాస్తవం.ఇరవైయేళ్ళనాటి కేసుకు సంబంధించిన తీర్పులో సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాలు, ఆదేశాలు సముచితమైనవి. 1996లో ప్రకాశంజిల్లా సింగరాయకొండ దగ్గర జరిగిన రోడ్డుప్రమాదంలో మరణించిన ఒక వ్యక్తి కుటుంబసభ్యులకు పరిహారం చెల్లించే విషయంలో జరిగిన అన్యాయాన్ని ఈ తీర్పు ప్రశ్నించింది. కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయినందుకు బీమా కంపెనీనుంచి పదిలక్షల రూపాయల నష్టపరిహారాన్ని అతని కుటుంబసభ్యులు కోరితే, వాహనానికి బీమా ఉన్నా, వాహన యజమాని వ్యక్తిగత రిస్కును కవర్ చేసే అదనపు బీమా ప్రీమియం కట్టనందుకు ఈ పరిహారం కోరే అర్హత ఆ కుటుంబానికి లేదని ట్రైబ్యునల్ తేల్చేసింది. మూడేళ్ళ తరువాత హైకోర్టు బాధిత కుటుంబం పక్షాన తీర్పు వెలువరించి, నెలవారీ ఆదాయం ప్రాతిపదికన ఓ పదిలక్షలరూపాయలు పరిహారంగా చెల్లించాలని బీమా కంపెనీని ఆదేశించడంతో ఆ సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును సమర్థిస్తూ, వాహనంలో కూర్చున్న ప్రతీ వ్యక్తికీ బీమా కంపెనీలు కాంప్రహెన్సివ్ పాలసీ కింద పరిహారం చెల్లించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంచేయడం సముచితం. వాహన బీమాకు సంబంధించి ధర్మాసనం జారీ చేసిన సూచనలను, మార్గదర్శకాలను అమలులోకి తీసుకురావడం ప్రభుత్వం విధి. ఇంటికి ఆధారమైన వ్యక్తి వాహన ప్రమాదంలో మరణిస్తే, ఆ కుటుంబం పడే వేదన, కష్టాలు ఊహకు అందనివి. వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతూ, వాహనదారుల మత్తువల్లనో, అలసటవల్లనో అధిక ప్రమాదాలు జరుగుతున్న రోజులివి. లైసెన్సులు లేని డ్రైవర్లను, ఇన్సూరెన్స్ లేని వాహనాలను నియంత్రించడం, ప్రమాదాలను నివారించడం ప్రభుత్వాల కర్తవ్యం.

## ఐక్యతే మన బలం క్విట్ ఇండియా స్ఫూర్తిపై పవన్ ట్వీట్

మొదటిపేజీ తరువాయి - చరిత్ర గతిని మార్చి, భారతీయ ఆత్మను మేల్కొల్పిన మహోన్నత ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమమని ఆయన కొనియాడారు."1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ ఇచ్చిన 'డూ ఆర్ డై' (సాధించు లేదా మరణించు) పిలుపు కోట్లాది మంది భారతీయుల్లో అచంచలమైన దేశభక్తిని, ధైర్యసాహసాలను నింపింది. ఈ నినాదం స్వాతంత్ర్య పోరాటాన్ని ఉవ్వెత్తున ఎగసిన జాతీయోద్యమంగా మార్చింది" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మాతృభూమి విముక్తి కోసం ప్రాణత్యాగాలు చేసిన ఆ మహనీయులకు తాను శిరస్సు వంచి ప్రణమిల్లుతున్నట్లు తెలిపారు.భారతదేశ వాస్తవిక శక్తి ప్రజల ఐక్యతలో, సవాళ్లను అధిగమించాలనే సమష్టి సంకల్పంలోనే ఉందని ఈ ఉద్యమం మనకు గుర్తుచేస్తోందన్నారు. పటిష్టమైన, స్వయం సమృద్ధ, అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించడం ద్వారానే ఆ వీరుల కలలకు, వారి త్యాగాలకు సరైన న్యాయం చేకూరుతుందని పవన్ కల్యాణ్ తన పోస్టులో వివరించారు.

## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

మొదటిపేజీ తరువాయి - గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు కిలోమీటర్ల మేర బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు.నిన్న (ఆగస్టు 8) మొత్తం 87,658 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 40,606 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.13 కోట్లుగా నమోదైంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు 4.15 లక్షల లడ్డూలను విక్రయించగా, 3.09 లక్షల మందికి అన్నప్రసాదం అందించారు.వారాంతం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగినట్లు తెలుస్తోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అధికారులు తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలు కల్పిస్తూ రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ రద్దీ నేపథ్యంలో, తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ సూచిస్తోంది.

## హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?



మొదటిపేజీ తరువాయి - కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# జాతీయ జెండాతో పాటు మీ అజెండా ఉండాలి

మొదటిపేజీ తరువాయి - కూడా ఉండాలని పిలుపునిచ్చారు."సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. ద్రౌపది ముర్ము, అబ్దుల్ కలాం, బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, నరేంద్ర మోదీ వంటి మహనీయులంతా సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. 'నేను ఏంటి? ఎలా ఎదగాలి? ఈ సమాజానికి, దేశానికి నేనేం ఇవ్వాలి?' అనే లక్ష్యంతో పనిచేయాలి. మీ విజయం దేశ విజయమవుతుంది.." అని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని వ్యాపింపజేసేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు 'అనే నేను' పేరుతో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.గిరిజన ప్రాంతాల్లోని ఆర్థిక స్వావలంబనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాను 25 ఏళ్ల క్రితం ఒక చిరు ప్రయత్నంగా ప్రారంభించిన అరకు కాఫీ, నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచడాన్ని ఆయన గుర్తుచేశారు. "అరకు కాఫీకి నేనే పేరు పెట్టాను. దానిని మార్కెటింగ్ చేసి, ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆస్ట్రేలియా ప్రధాని వరకు బహుకరించి, గ్లోబల్ బ్రాండ్‌గా నిలబెట్టాను. ఇవాళ పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాళ్లు ఉన్నాయి" అని గర్వంగా ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లం వంటి స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థలతో 19 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి నాలుగు కీలక రంగాలపై దృష్టి పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, ఆదాయ మార్గాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.మౌలిక వసతులు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 2,336 గిరిజన ఆవాసాలకు మిషన్ మోడ్‌లో రోడ్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. 'జల్ జీవన్ మిషన్' కింద 2027 డిసెంబర్ నాటికి ప్రతి గిరిజన ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాలకు సైతం టెలికాం కనెక్టివిటీ అందించి, డోలీ మోతలు లేని సమాజాన్ని నిర్మిస్తామన్నారు.విద్య: 'తల్లికి వందనం' కింద 4.92 లక్షల మంది గిరిజన విద్యార్థులకు రూ.650 కోట్లు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖలోని మేకవారిపాలెంలో 600 మంది విద్యార్థులతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేసి, ఐఐటీ వంటి జాతీయ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఏటా కనీసం 100 మంది గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యమన్నారు.వైద్యం: పాడేరులో మెడికల్ కాలేజీతో పాటు పార్వతీపురం, రంపచోడవరం, శ్రీశైలం వంటి ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. 'సంజీవిని' ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తామని, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ.10,000 పింఛను అందిస్తూ, వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రకటించారు.గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలనే ఆశయంతో ఎన్టీఆర్ హయాంలో పురుడుపోసుకుని, తాను 2000 సంవత్సరంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ను కాపాడతామని చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ జీవోను కొట్టివేయడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. "ఈ జీవోను చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా నిలబడేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తాం. ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆవేశంతో కాకుండా ఆలోచనతో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దీనిపై ముందుకు వెళతాం" అని భరోసా ఇచ్చారు.గిరిజన ప్రాంతాలను కేవలం వెనుకబడిన ప్రాంతాలుగా కాకుండా, అపార అవకాశాలున్న ప్రాంతాలుగా చూస్తున్నామని, అక్కడి పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఉపయోగించుకుని టూరిజం హబ్‌లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి గిరిజన ఇల్లు 'అతిథి గృహం'గా మారాలని, తద్వారా ప్రపంచానికి ఆతిథ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యాలను సాధించడంలో ఆదివాసీలు కీలక పాత్ర పోషించాలని, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# ఏదో ఒకరోజు అమిత్ షా సమాధానం చెప్పక తప్పదు

మొదటిపేజీ తరువాయి -

ఇప్పుడు తనకు ఏదారీ కనిపించటం లేదని అతడు తనతో చెప్పినట్లు తెలిపారు. ఇది ఆ విద్యార్థి వైఫల్యం కాదని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వలేని ప్రస్తుత వ్యవస్థ వైఫల్యమని ఆయన విమర్శించారు. యువతే దేశానికి వెలుగు అని, వారికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశపు గొప్ప బలం యువతేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, యువ భారతీయులకు తమ గళాలను, ఆందోళనలను వినిపించడానికి, తమ హక్కులు, కలలు, ఆకాంక్షల కోసం పోరాడటానికి ఒక వేదికను అందించడంలో ఐవైసికి ఉన్న ప్రాముఖ్యాన్ని ఎక్స్‌లో ప్రస్తావించారు."ఐవైసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ సభ్యులందరికీ శుభాకాంక్షలు. భారతదేశపు అతిపెద్ద బలం దాని యువతే. యువ భారతీయులకు ఒక వేదికను అందించడంలో ఐవైసికి అద్భుతమైన చరిత్ర ఉంది. యువత తమ గొంతుకనను వినిపించడంలో, వారి సమస్యలను లేవనెత్తడంలో, వారికి వ్యతిరేకంగా రూపొందించిన వ్యవస్థతో పోరాడడంలో, ఐవైసి ప్రతి అడుగులోనూ వారికి అండగా నిలుస్తుంది" అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని కెపి గ్రౌండ్‌లో శనివారం 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు.భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగమైన భారత యువజన కాంగ్రెస్ 1960 ఆగస్టు 9న స్థాపించారు. ఈ పార్టీ గతంలో కాంగ్రెస్ పార్టీలోనే ఒక భాగంగా ఉండేది. ఆ తర్వాత,అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దీనిని ఒక అనుబంధ సంస్థగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం, ఈ సంస్థలో రెండు కోట్లకు పైగా సభ్యులు ఉన్నారు. ఈ సంస్థ 'శక్తి సూపర్ షీ' అనే ప్రచారంతో సహా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది0. అయితే, వీటి ప్రధాన లక్ష్యం కాంగ్రెస్ పార్టీతో మహిళల దేశవ్యాప్త అనుబంధాన్ని, భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బలోపేతం చేయడం. ఇతర కార్యక్రమాల్లో భారత్ జోడో నాయకత్వ కార్యక్రమం, పెహ్లా ఓటు, ఇందిరా ఫెలోషిప్, యువత హక్కుల కోసం గళం విప్పడం వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉదయ భాను చిబ్, కృష్ణ అల్లవారు ఈ సంస్థకు అధ్యక్షుడిగా, సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం(ఆగస్టు 9) సందర్భంగా దేశంలోని ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ రాహుల్ గాంధీ ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీలే దేశపు అసలైన యజమానులని, వారి విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు భారతదేశానికి లభించిన అమూల్యమైన వారసత్వ సంపదగా ఆయన కొనియాడారు. భూమి, అటవీ సంపదపై వారికి ఉన్న హక్కులతో పాటు, వారి అస్తిత్వం ఆత్మగౌరవం కోసం సాగే పోరాటంలో వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

# బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ

మొదటిపేజీ తరువాయి -

కొన్ని దేశాలతో భారీ ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. 'ది వీక్' పత్రిక ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఈ క్షిపణి కొనుగోలుకు చర్చలు వేగవంతమయ్యాయి. 2022 జనవరిలో ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న భారత్, ఆపరేషన్ సిందూర్ తర్వాత మరిన్ని విజయాలు సాధించింది. వియత్నాం సుమారు 629 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని ఖరారు చేయగా, ఇండోనేషియా కూడా 200 నుంచి 300 మిలియన్ డాలర్ల మధ్య విలువైన ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. యూరప్, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాకు చెందిన డజనుకు పైగా దేశాలు కూడా బ్రహ్మోస్ కొనుగోలుపై ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయి.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), పాకిస్థాన్‌లోని కీలక ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా, భారత వాయుసేన విమానాలు అంతర్జాతీయ సరిహద్దు దాటకుండానే సుమారు 15 బ్రహ్మోస్ క్షిపణులను పాక్ సైనిక స్థావరాలపై ప్రయోగించాయి. ఈ దాడుల కచ్చితత్వం, తీవ్రత పాకిస్థాన్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా, పాకిస్థాన్ మోహరించిన చైనా నిర్మిత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను బ్రహ్మోస్ విజయవంతంగా ఛేదించడం ఒక కీలక పరిణామం. ఈ క్షిపణి దాడుల ధాటికి తట్టుకోలేకే పాకిస్థాన్ వెంటనే కాల్పుల విరమణకు పిలుపునిచ్చిందని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామమే బ్రహ్మోస్‌పై ప్రపంచ దేశాలకు నమ్మకాన్ని పెంచింది. పెరుగుతున్న దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని భారత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. హైదరాబాద్, నాగ్‌పూర్, పిలానీలతో పాటు ఇటీవల లక్నోలో కొత్తగా ప్రారంభించిన ప్లాంట్‌లో కూడా ఉత్పత్తి మొదలైంది. ప్రస్తుతం ఈ నాలుగు కేంద్రాల్లో నెలకు కనీసం నాలుగు క్షిపణులను తయారు చేసే సామర్థ్యం ఉండగా, దీనిని మరింత విస్తరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత నావికాదళంలోని ప్రతి ప్రధాన యుద్ధనౌక, వాయుసేనలోని ప్రతి ఫైటర్ జెట్‌ను బ్రహ్మోస్‌తో సన్నద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.బ్రహ్మోస్ ప్రాజెక్టుకు 1997లో అంకురార్పణ జరిగింది. అప్పటి డీఆర్‌డీఓ చీఫ్ ఏపీజే అబ్దుల్ కలాం నేతృత్వంలోని ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భూమికి సమీపంగా ప్రయాణించే క్రూయిజ్ క్షిపణి లోటును గుర్తించారు. ఈ క్రమంలోనే రష్యాతో కలిసి బ్రహ్మోస్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. డీఆర్‌డీఓ, రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయేనియా సంయుక్త భాగస్వామ్యంతో 'బ్రహ్మోస్ ఏరోస్పేస్' ఏర్పడింది. తొలినాళ్లలో 'పీజే-10' అనే కోడ్‌నేమ్‌తో అత్యంత రహస్యంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేశారు.మరోవైపు, బ్రహ్మోస్‌లో కొత్త వేరియంట్ల అభివృద్ధిపై కూడా శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. నీటి అడుగున ప్రయోగించే సామర్థ్యమున్న వెర్షన్, తేలికైన మినీ వేరియంట్‌ను రూపొందించే పనులు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో బ్రహ్మోస్‌ను తయారు చేసి, తేజస్, ఎల్‌సీఏ ఎంకే 2 వంటి దేశీయ యుద్ధ విమానాలకు అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

## రుద్రమదేవి నుంచి శ్రీకృష్ణదేవరాయల వరకు

మొదటిపేజీ తరువాయి - సోకినప్పుడు అమ్మవారిని శాంతింపజేయడానికి ఈ పండుగ మొదలైందని చాలామంది భావిస్తారు. కానీ, అంతకు కొన్ని వేల సంవత్సరాల ముందు నుంచే తెలంగాణ గడ్డపై ఈ సంప్రదాయం ఉందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.చరిత్ర పరిశోధకుడు డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణ ప్రకారం, సుమారు 3 వేల ఏళ్ల కిందటే ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనం సమర్పించే ఆచారం ఉంది. దీనికి నిదర్శనంగా కామారెడ్డి జిల్లా మరంద్రాళ్ల తండా సమీపంలోని రాతి గుట్టల్లో స్త్రీలు నెత్తిన బోనం ఎత్తుకున్న శిల్పాలు కనుగొన్నారు. అంతేకాకుండా, సుమారు 1600 ఏళ్ల కిందటి విష్ణుకుండినుల కాలం నాటి 'గర్భాపాత్ర' కూడా మేడ్చల్ జిల్లా కీసరగుట్ట వద్ద లభించింది.కాకతీయుల పాలనలోనూ బోనాలు వైభవంగా జరిగాయి. కాకతీయ రాణి రుద్రమదేవి తన కుమార్తె ముమ్మడమ్మకు సంతానం కలగాలని మొగిలిచర్లలోని ఏకవీరాదేవికి బోనం సమర్పించినట్లు ఏకామ్రనాథుడి 'ప్రతాప చరిత్ర' గ్రంథంలో ఉంది. పండితారాధ్య చరిత్రలో కూడా ఈ ఉత్సవాల ప్రస్తావన కనిపిస్తుంది.బోనాల పండుగ గురించి అధికారికంగా ప్రస్తావించిన మొట్టమొదటి శిలాశాసనం శ్రీకృష్ణదేవరాయల కాలం నాటిది. క్రీ.శ. 1516 మే 4న వేయించిన ఈ శాసనం ప్రస్తుతం హైదరాబాద్‌లోని రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాలలో ఉంది. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులోని గొబ్బూరులో లభించిన ఈ శాసనంలో, బోనాల పండుగ నిర్వహణ కోసం రాజ్యం నుంచి చెల్లించాల్సిన పన్నులను రద్దు చేస్తున్నట్లు స్పష్టంగా పేర్కొన్నారు.హైదరాబాద్ నిర్మాత మహమ్మద్ కులీ కుతుబ్ షా కాలంలోనూ బోనాల సంప్రదాయం కొనసాగింది. శాలిబండ గ్రామంలో బోనాలు జరుపుకుంటున్న దృశ్యాలున్న ఒక సూక్ష్మ చిత్రపటం దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. గోల్కొండ కోటలోని జగదాంబిక ఆలయంలో గత 400 ఏళ్లుగా ఆషాఢ బోనాలు నిరంతరాయంగా జరుగుతున్నాయి. ఈ ఆధారాలన్నీ పరిశీలిస్తే, 1816లో ప్లేగు వ్యాధి నిర్మూలన కోసం ప్రారంభమైందన్న వాదన కంటే ఎంతో ముందే బోనాల పండుగ తెలంగాణ జనజీవనంలో, సంస్కృతిలో భాగమైందని స్పష్టమవుతోంది.

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు.. విద్యార్థుల నిరసన!

మొదటిపేజీ తరువాయి - యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకోత్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు.తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం నల్సార్‌లో ఒక సంప్రదాయంగా వస్తోంది.కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (ఠxూూ)లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు టిస్ తర్వాత నల్సార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం. విద్యార్థుల లేఖతో నల్సార్ యాజమాన్యం ఇప్పుడు ఇరకాటంలో పడింది.

# ట్రంప్ కొత్త హెయిర్‌స్టైల్‌పై రచ్చ.. సోషల్ మీడియాలో మీమ్స్ వెల్లువ!

మొదటిపేజీ తరువాయి - ప్రసంగంలో ఆర్థిక విజయాల గురించి మాట్లాడుతున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఆయన కొత్త హెయిర్‌స్టైల్‌పైనే చర్చ మొదలైంది.ఆగస్టు 5న లాస్ వెగాస్‌లోని రెడ్ రాక్ క్యాసినోలో జరిగిన కార్యక్రమంలో ట్రంప్ పాల్గొన్నారు. అయితే, ఆయన ప్రసంగం కంటే ఆయన తలకట్టే పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. నెటిజన్లు ఆయన కొత్త లుక్‌పై మీమ్స్, జోకులతో హోరెత్తించారు. కొందరు "ట్రంప్ పెద్ద జుట్టు మీమ్స్ హద్దులు దాటాయి" అని కామెంట్ చేయగా, మరికొందరు "ట్రంప్ వయసు వెనక్కి వెళ్తోందనడానికి ఇదే నిదర్శనం. ఆయన హెయిర్ అద్భుతంగా ఉంది" అని ప్రశంసించారు. మరోవైపు ట్రంప్ విగ్గు పెట్టుకున్నారని సెటైర్లు పేలాయి. "ది న్యూ ట్రంప్ హెయిర్ సీరమ్" పేరుతో ఒక ఏఐ-జనరేటెడ్ వీడియో కూడా 'ఎక్స్' (ట్విట్టర్)లో వైరల్ అయింది.ఈ నేపథ్యంలో ట్రంప్ తీరపై ఆయన సోదరుడి కుమార్తె మేరీ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కొత్త హెయిర్‌స్టైల్ 'రుడాల్ఫ్ ది రెడ్-నోస్డ్ రెయిన్‌డీర్' యానిమేషన్ చిత్రంలోని 'హెర్మీ ది ఎల్ఫ్' పాత్రను గుర్తు చేస్తోందని ఆమె ఎద్దేవా చేశారు. అయితే, ఆ జుట్టు బాగుందా లేదా అనే విషయం తనకు అనవసరమని స్పష్టం చేశారు.అంతటితో ఆగకుండా ట్రంప్ తన జుట్టుపై చూపిస్తున్న శ్రద్ధ.. అల్జీమర్స్ బాధపడుతూ చనిపోయిన తన తండ్రి ఫ్రెడ్ ట్రంప్‌ను గుర్తు చేస్తోందని మేరీ ఆవేదన వ్యక్తం చేశారు. "మా నాన్నకు అల్జీమర్స్ వచ్చిన తర్వాత తన జుట్టు రాలిపోవడంపై తీవ్రంగా ఆందోళన చెందేవారు. సరిగ్గా సరిపోని విగ్గు ధరించేవారు. తన జుట్టుకు, మీసానికి రంగు వేసుకునేవారు. ఇప్పుడు ట్రంప్ ను చూస్తుంటే ఆయనే గుర్తొస్తున్నారు" అని మేరీ ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో



వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ట్రంప్ హెయిర్‌స్టైల్ వ్యవహారం మరింత చర్చనీయాంశంగా మారింది.

## మీర్పేట్, బడంగ్‌పేట్‌లలో వైభవంగా బోనాల ఉత్సవాలు
## పాల్గొన్న మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి



**బడంగ్‌పేట్ సర్కిల్ ఆగష్టు 9(వార్త వేకువ) :** మీర్పేట్ మరియు బడంగ్‌పేట్ పరిధిలో బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మికంగా, ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బోనాల ఉత్సవాలను ప్రజలందరూ అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ, ఇల్లా పాపలు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆ దేవదేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో తీగల కృష్ణారెడ్డితో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల



**బడంగ్‌పేట్ ఆగష్టు9(వార్త వేకువ) :** ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గల నాదర్గుల్, బడంగ్‌పేట్, ప్రశాంతి హిల్స్, ఆర్కేపురం డివిజన్లలోని పలు అమ్మవారి ఆలయాలను మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు గారు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ, ఆషాడ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణలోని ప్రతి కుటుంబంపై జగజ్జనని అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం బడంగ్ పేట్ గ్రామంలో టీం మహాకల్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నటువంటి మహా తొట్టెల ఊరేగింపులో భాగంగా తొట్టెలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి



**బడంగ్‌పేట్ ఆగష్టు9 (వార్త వేకువ):** జిల్లెలగూడ మీర్పేట్ ప్రశాంతి హిల్స్ లో బోనాల పండుగ సందర్భంగా బాలాపూర్ చౌరస్తా లో లెనిన్ నగర్ కట్ట పైన ఉన్న అమ్మవారిని దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి గారు తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి గారు టిపిసిసి నెంబర్ మీర్పేట్ అధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి గారు జిల్లెలగూడ అధ్యక్షులు సిద్దల శ్రీశైలం గారు వీరితోపాటు సిద్ధల దశరథ్ గారు, వెంకటేష్ గౌడ్ గారు సంతోష్, వెంకటేష్, కాల కుమార్, మరియు స్థానికంగా ఉండే మీర్పేట్ సోషల్ మీడియా బావోజు సిద్దేశ్వర చారి,కుతాడి సుధాకర్,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,కుతాడి సురేష్, కాంటెస్ట్ కార్పొరేటర్ గుని శ్యామ్,అరపుల నరేష్ , జిల్లా వెంకటేష్, బానవత్ శివ,వినోద్, రాము,అర్జున్, మరియు స్థానికులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భవన నిర్మాణ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన బావండ్లపల్లి చెన్నయ్య




**నల్గొండ జిల్లా,చింతపల్లి ఆగష్టు9 (వార్త వేకువ) :** చింతపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరింది. కూలీ రేట్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నా కార్మికుల సమ్మెకు తెలంగాణ మలిదశ ఉద్యమనేత, ప్రముఖ న్యాయవాది బావండ్లపల్లి చెన్నయ్య ప్రత్యక్షంగా హాజరై తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికుల వేతనాలను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికులు కోరుతున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి, సానుకూల పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు కడారి శ్రీను, ఊరే పెద్దయ్య, పెండ్యాల వెంకటేష్, నేతళ్ల ఆంజనేయులు, రాశిక సైదులు, తాళ్ల నగేశ్, కొంగల సత్యయ్య, సిద్ధ సైదులు పాల్గొన్నారు.కూలీ రేట్ల పెంపుపై స్పష్టమైన హామీ లభించే వరకు కార్మికుల పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు

## డా. నందిని సిధారెడ్డి సాహిత్య సమాలోచన వ్యాస సంకలన గ్రంథావిష్కరణ

**హైదరాబాద్.ఆగష్టు09 (వార్త వేకువ) :** తెలుగు భాషా చైతన్య సమితి మరియు ౧+ూ౫= మహిళా డిగ్రీ కళాశాల, మహేంద్ర హిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా. నందిని సిధారెడ్డి సాహిత్య సమాలోచన వ్యాస సంకలన గ్రంథాన్ని మాజీ మంత్రివర్యులు శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు భాషా చైతన్య సమితి ప్రధాన సంపాదకులు డా. జయప్రకాష్ అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ బాలాచారి, విశ్రాంత ఆచార్యురాలు డా. మృణాళిని తదితరులు పాల్గొన్నారు. గ్రంథావిష్కరణ సందర్భంగా శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ మార్పు కోసం ఓపికతో కృషి చేసే అరుదైన కవి నందిని సిధారెడ్డి అని కొనియాడారు. వ్యక్తిగత ప్రతిష్ట కంటే సమాజ ప్రతిష్ట కోసం జీవించిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని పేర్కొన్నారు. 2001లో తన సాహిత్య తత్వానికి విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ పురస్కారాలను తిరస్కరించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. కర్తృత్వం, వక్తృత్వం, నేతృత్వం సమన్వయించిన కవి సిధారెడ్డి గారిని "అభినవ పోతన" అని అభివర్ణించడం అతిశయోక్తి కాదని వ్యాఖ్యానించారు. డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ, "నా ధైర్యం, స్థైర్యం నా ఊరు బందారం అయితే, నా బలం నా సాహిత్యమే" అని పేర్కొన్నారు. తన



సాహిత్యంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించి, సుమారు ఎనిమిది వందల పేజీల బృహత్ గ్రంథంగా వెలువరించిన తెలుగు భాషా చైతన్య సమితి, మహిళా డిగ్రీ కళాశాల, డా. జయప్రకాష్, బడే సాబ్, శ్రీభాష్యం అనురాధ, డా. ఎడ్ల కల్లేశ్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ ఏనుగు నర సింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతి విషయాన్ని కొత్త కోణంలో దర్శించే దృష్టి సిధారెడ్డి గారి ప్రత్యేకత అని, పేదల పక్షాన నిలిచే ఆయన కవిత్వం చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. డా. మృణాళిని మాట్లాడుతూ, వినయం, మిత్రతత్వం, విశాల దృక్పథం కలిగిన సిధారెడ్డి గారు ఎన్ని పదవులు వచ్చినా గర్వం తెలియని వ్యక్తి అని పేర్కొన్నారు. ఏ కవితా ప్రక్రియ లోనైనా విశిష్ట వస్తు శిల్పాన్ని సృష్టించగల అరుదైన కవి అని అభి వర్ణించారు. ఆచార్య కొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ, రియలిజం, సరియ లిజం, పోస్ట్ మోడర్నిజం ప్రభావాలతో పాటు గుగియాతి యాంగో, ఆంటోనియో గ్రామ్షీ వంటి ఆలోచనాపరుల ప్రభావం సిధారెడ్డి గారి రచనల్లో ప్రతి ఫలించిందని అన్నారు. తెలంగాణ మాండలిక ప్రజాభాషను నిజాయితీగా కవిత్వంలో ప్రతిష్ఠించిన కవి అని కొనియాడారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సిధారెడ్డి గారు ప్రాంతీయ ఆధిపత్యాన్ని ధిక్కరించినా వ్యక్తిగతంగా ఎవరిపట్లా విద్వేషం పెంచుకోలేదని పేర్కొన్నారు. ఆయన సాహిత్యం ప్రపంచ స్థాయి కవిత్వమని అభినందించారు. ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ, "దళిత, శ్రామిక, కార్మిక శక్తులే సిధారెడ్డి గారి కవిత్వం" అని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాల హృదయ స్పందనగా ఆయన సాహిత్యం నిలిచిందని, విప్లవోద్యమం నుంచి నేటి వరకు నిరంతర సాహిత్య సృజన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ సాహిత్య సెమినార్‌లో 117 మంది రచయితలు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో పాఠ్యపుస్తక రచయిత శ్రీ కృష్ణయ్య, డా. ఎడ్ల కల్లేశ్, శ్రీభాష్యం అనురాధ, జగన్ లకుమల్ల, పి. జంగయ్య, నాలేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, అవసుల భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐటీడీఏ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలో

**ఫ్లెక్సీలో కనిపించని ఆదివాసి ఎమ్మెల్యే**
**వెంకట్రావు సర్పంచ్ కృష్ణ ల ఫోటోలు**
**ఆదివాసి బిడ్డలకు ఇంత అవమానమా**
**ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం**

**భద్రాద్రి జిల్లా ఆగస్టు 9 (వార్త వేకువ) :** భద్రాచలం పట్టణంలో ఆదివారం జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, అధికారికంగా, ఐటిడిఏ, ఆధ్వర్యంలో గిరిజన భవన్ లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమంలో ఐటీడీఏ అధికారుల నిర్లక్ష్యంతో, ఆదివాసి ప్రజాప్రతినిధులకు, ఘోర అవ మానం, ఐటిడిఏ అధికారులు వ్యవహరించిన తీరు పలు అను మానా లకు దారితీస్తున్నాయి. అధికారుల తీరుపై మండిపడుతున్న ఆదివాసి సంఘాల నాయకులు, ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల జేఏసీ నాయ కులు,మాట్లాడుతూ, ఐటీడీఏ ప్రభుత్వ అధికారుల నేతృ త్వంలో, అధికారికంగా జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్య క్రమం లో భాగంగా, స్టేజ్ పై కట్టిన ఫ్లెక్స్ లో భద్రాచలం నియోజక`వర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మరియు భద్రా చలం మేజర్, గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ.. ల ఫోటోలను మర్చి పోయారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆదివాసి బిడ్డలకు ప్రభుత్వ అధికారులు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ, స్థానికంగా ఉన్న ఆదివాసి, ల ప్రజాప్రతినిధులను, ఐటీడీఏ,అధికారులు,అవమానపరచడమేంటని? ఫ్లెక్సీలో, ఫోటోలు పెట్టకుండా, ఆదివాసి బిడ్డలైనటువంటి. గౌరవ ఎమ్మెల్యే, ను గౌరవ సర్పంచ్ లను, ఇంత ఘోరంగా అవమాన పరుస్తారా? అంటూ ఇది ప్రభుత్వ అధికారులు తీరు సరైంది కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రోటోకాల్ ప్రకారంగా స్థానిక ఎమ్మెల్యేను గాని, స్థానిక సర్పంచ్, ను గాని, ఒక ఆదివాసి బిడ్డలు అయినటువంటి వారిని, ఐటిడిఏ అధి,కారులు, గౌరవించకపోవడం చాలా బాధాకరమని. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా అధికారులు తీరు మార్చుకోవాలని, ఐటిడిఏ, యంత్రాంగం ఇక నైనా జాగ్రత్తలు పాటించాలని ఆదివాసి సంఘాల నాయకులు సూచించారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసి నాయకులు తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ, అసలు ఈ కార్యక్రమం అనేది ఆదివాసీలది. ప్రోటోకాల్ ప్రకారం ఫోటోలు, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ,ల ఫోటోలు లేక పోవడం ఆశ్చర్యం.. కలిగిస్తున్నాయని, అధికారుల తీరు సరైన పద్ధతి కాదని ఈ దురదృష్టకర సంఘటనపై, మేము ఆదివాసి బిడ్డలుగా ఖండిస్తున్నామని,వారు తెలి పారు. అధికారికంగా




ప్రభుత్వ పరంగా జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం మీటింగ్ కి హాజరుకాని గిరిజనేతరులు ప్రజా ప్రతినిధులు ఫోటోలు ఉన్నాయి. కానీ, ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున స్థానిక ఆదివాసి నాయకులను అవమాన పరుస్తారా అంటూ వారు ఆదివాసి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆదివాసి బిడ్డలైన ప్రజా ప్రతినిధుల ఫోటోలు ఫ్లెక్సీలో పెట్టకపోవడం, చాలా బాధాకరమని ఆదివాసి బిడ్డలను అవమానపరచడమే అని అన్నారు. ఇలాంటి సంఘ టనలు భవిష్యత్తులో జరగకుండా అధికారులు, సమ న్వయంతో పనిచేయాలి అని తెలుపుతూ ఆదివాసీ బిడ్డలను గౌర వించే సంప్రదాయ సంస్కృతిని ప్రతి బింబించే విధంగా చర్యలు చేపట్టా లని కోరారు. చర్చనీయంగా మారిన సంఘటన..... ప్రభుత్వ ఐటిడిఏ అధికారులు... ఈ విషయంపై.... ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## మండల వ్యాప్తంగా ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు

**ఆదివాసీల హక్కుల కోసం చట్టాలను పటిష్టంగా అమలు చెయ్యాలి**
**ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహరావు**

**భద్రాద్రి జిల్లా ఆగస్టు 9 (వార్త వేకువ) :** అశ్వాపురం మండల కేంద్రంలో, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల ఆదివాసి జేఏసీ, తుడుందెబ్బ, ఆదివాసి సంఘాల నాయ కులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆదివాసీ జెండాను, మండల ఆదివాసి జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు ఆవిష్కరించి,ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ బిర్సా ముండా కు నివాళర్పించారు. అనంతరం ఆటపాటలతో చింతిర్యాల క్రాస్ రోడ్ నుంచి ప్రధాన సెంటర్ వరకు, భారీ ర్యాలీగా వెళ్ళి అంబేద్కర్ ఫోటోకు పూల మాల వేశారు. అనంతరం ఆదివాసి భవన్, సభ సమావేశానికి చేరుకొని మండల పరిధిలో గల ఆదివాసి సర్పంచులకు జేఏసీ తరుపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా, ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ ద్వారా ఆదివాసీల హక్కులకు ప్రత్యేక రక్షణ కల్పించింది. ఆ హక్కులను తెలుసుకొని చట్టబద్ధంగా వినియోగించుకోవాలి. అడవి, భూమి, జీవనోపాధి, స్వయం పాలన వంటి హక్కులను పరిరక్షించుకోవడానికి అందరం ఐక్యంగా ఉండాలి. యువత చదువులో, ఉద్యోగాల్లో, క్రీడల్లో, రాజకీయాల్లో ముందుకు రావాలి. అదే సమయంలో తమ మూలాలను, తమ సంస్కృతిని మరవకూడదు. ఐక్యతే మన బలం.ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మన హక్కులను కాపాడుతూ, మన సంస్కృతిని నిలబెడుతూ, భావితరాలకు మంచి భవిష్యత్తును అందిద్దా మని ఆదివాసీ ప్రజల హక్కులను పరిరక్షించే లక్ష్యంతో మొదటిసారి






ఐక్యరాజ్య సమితి 1982 ఆగస్టు 9న జెనీవాలో ఒక సమావేశాన్ని నిర్వహించి దీనికి ప్రేరణగా ఏటా అ తేదీన అంతర్జాతీయా ఆదివాసీ దినోత్సవం గా నిర్వహించాలని 1994 లో ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసిందని అన్నారు. అప్పటి నుండి ప్రతి ఏటా ఆదివాసి అవతరణ దినోత్సవం జరుపుకోవటం అనవాయితీ గా వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుక నాడు జెండా ఎగరవేశాము, మా వంతు అయిపోయిందని, అని చేతులు దులుపుకునే విధంగా కాకుండా, మనకు దక్కాల్సిన సంక్షేమ ఫలాలు గాని మన హక్కులు ఎందుకు పొందుకోలేక పోతున్నామని, ఆదివాసి చట్టాలు ఎటు పోతున్నాయి 1/70 చట్టం అసలు అమలవుతుందా అని ప్రతి ఆదివాసి బిడ్డలు ఆలోచన చెయ్యాలని , ఆదివాసీల తరుపున పోరాటాలు చెయ్యటానికి సిద్ధంగా ఉండాలని మన చట్టాలు, మన హక్కులు అమలయ్యే విధంగా ప్రభుత్వాలపై పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ప్రతి ఒక్క ఆదివాసి కూడా తమ హక్కుల సాధనకై పోరాటం చేస్తే మున్ముందు భవిష్యత్ తరాలకు మనం అందించేది మన హక్కులు చట్టాలు మాత్రమేనని, చెప్పారు.ఆదివాసీలు రాజకీయాలకు అతీతంగా మన జాతి కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు. కార్యక్రమం అనంతరం భారీ ఎత్తున భోజనాలు ఏర్పాటు చేశారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా, ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు, మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాలు జరుపుకోవటం ఎంతో హర్షనీయమని అని అంటూ ఈ కార్యక్రమాన్ని ఇంత భారీ ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డలకి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరై, ఈ కార్యక్రమాన్నికి సహకరించి పాల్గొని విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఆదివాసి జేఏసీ నాయకులు, తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసి జేఏసీ ఉద్యోగులు, యువతీ యువకులు మరియు మహిళలు మహిళలకు, ఆదివాసి సంఘాల నాయకులు కార్యకర్తలు కొమరం భీమ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

**జడ్చర్ల ఆగష్టు 9 (వార్త వేకువ) :** జడ్చర్ల నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, శాసన సభ్యులు అనిరుద్ రెడ్డి గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ సమీపంలో ఉన్న సిగ్నల్ గడ్డ చౌరస్తాలో జడ్చర్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, యువజన కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ తరపున పోరాటాలు కొనసాగిస్తూ, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ శివంత్ రెడ్డి గారు, జడ్చర్ల పట్టణ నాయకులు అశోక్ యాదవ్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు మిన్హాజ్ గారు, మండల అధ్యక్షుడు గోపాల్ యాదవ్ గారు, టౌన్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ గారు, నిత్యనందం గారు, వంశీ గారు, రఘు గారు, మాలిక్, నసీర్ గారు, తుంగ రఘు, నక్క శ్రీకాంత్ గారు, యువజన కాంగ్రెస్ నాయకులు అవేజ్ గారు, శ్రీనివాస్ యాదవ్ గారు, మహిళా నాయకురాలు సంధ్య గారు, మహేష్ యాదవ్ గారు, శ్రీకాంత్ రెడ్డి గారు, లక్ష్మణ్ నాయక్ గారు, ఇంటియాజ్ గారు, మల్లికార్జున్ గారు, మహబూబ్ నగర్ అసెంబ్లీకి చెందిన సల్మాన్ గారు, సంజీవ్ రెడ్డి గారు, మొహ్మద్ గారు, జడ్చర్ల మండల అధ్యక్షుడు షకీల్ గారు, మిడ్జిల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ గారు, ఊరుకొండ మండల అధ్యక్షుడు ఆది గారు, రాజాపూర్ మండల అధ్యక్షుడు గణేష్ గారు, జడ్చర్ల ఎన్ఎస్‌యూఐ నాయకులు శేఖర్ గారు, నరేష్ గారు, బాలానగర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివలింగం గారు, రాజాపూర్ ఉపాధ్యక్షుడు



చిన్నవెల్లి రమేష్ యాదవ్ గారు, శ్రీకాంత్ గారు, మాసూమ్ గారు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చౌటుప్పల్ పరిసర పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగాల సాధనకై సిపిఐ పోరుబాట

**ప్రజాచైతన్య యాత్రలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**చౌటుప్పల్,ఆగష్టు09 (వార్త వేకువ) :** చౌటుప్పల్ పరిసర ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు.ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చౌటుప్పల్ లో జరిగిన యాత్రలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలలో స్థానిక యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని,ఈ ప్రాంత వందలాది ఎకరాల వ్యవసాయ భూములు,పంటలు కాలుష్యం చేస్తు న్నారని, త్రాగునీరు సైతం కలుషితం చేస్తున్నారని అన్ని రకాలుగా స్థానిక ప్రజలు నష్టపోతున్న ఈ ప్రాంత నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి యాజమాన్యాలకు ఎందుకు అంత పట్టింపు అని ఆయన అన్నారు.కనీస ప్రమాణాలు పాటించ కుండా తమ ఇష్టానుసారంగా కంపెనీలను నిబంధనలు విరుద్ధంగా నిర్వ హిస్తూ, ఏదైనా ప్రమాదాలు జరిగితే బయటికి పొక్కకుండా లో లోపల రాయబారాలు నడుపుతూ అనేక మంది కార్మికుల కుటుం బాలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. పర్యా వరణాన్ని కాపా డాల్సిన



పిసిబి అధికారులు నామమాత్రపు తనిఖీల పేరుతో పరి శ్రమల యాజమాన్యాలకు వత్తాసు పలుకు తున్నారని, ప్రభుత్వాలు కలగ జేసుకుని ఈ ప్రాంతంలో ఉన్న యువత అభిప్రాయాలు తీసు కుని ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేయాలని కోరారు.లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అన్ని గ్రామాల నుండి యువతను సమీకరించి కంపెనీలు ఎదుట ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. అదేవిధంగా దేశంలో యువతలో రోజురోజుకు పెరుగు తున్న అసంతృప్తి ఒక చారిత్రక ఉద్యమంగా రూపు దాల్చ బో తుందని, యువతను నిర్లక్ష్యం చేసిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించ లేవని,ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా తమ ఇష్టాను సారంగా పరిపాలన సాగిస్తామంటే గతంలోలా నేటి యువత సహించ బోదని దానికి ఉదాహరణగా ఈ మధ్యకాలంలో ఢిల్లీలో జరిగిన ఉద్యమాన్ని పాలకపక్షాలు గుర్తుంచుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని,అలా జరగకపోతే ప్రజలు మళ్లీ రెండో ఆలోచన చేయాల్సి వస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సమిష్టి నిర్ణయం తో రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసల వస్తువుల ధరలను అరికట్టి పేద ప్రజల్ని ఆదుకోవాలని,చాలీచాలని వెతనంతో ఒక దినసరి కూలీ ఈరోజు జీవనం సాగించాలంటే పస్తులు ఉండే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ఆలోచన చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,బచ్చనగోని గాలయ్య,తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్,జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్,కలకొండ సంజీవ,చిలివేరు అంజయ్య, సూర్వి నర్సింహా,కొండూరి వెంకటేష్,బూడిగపాక జగన్,చలం పాండు రంగ రావు,ముత్యాల అంజయ్య,పిల్లి శంకరయ్య, ఉడుత రామ లింగం, బద్దుల సుధాకర్,టంగుటూరు రాములు,రొండి నర్సింహా, దాసరి అంజయ్య,రోషణగారి అంజయ్య,గుడ్డేటి బిక్షపతి, కుంటి పాపయ్య,మనోహర్,ఏఐటీయూసీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ట్రెండ్‌కు తగ్గట్టు కొత్త విషయాలు ఉంటే నేర్చుకుంటా

**సీఎం చంద్రబాబు 'కాఫీ కబుర్లు'**

**ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన 'కాఫీ కబుర్లు'**

**కార్యక్రమంలో పాల్గొన్న సీఎం**

**పార్టీ శ్రేణులతో ముచ్చట్లు**

**నేర్చుకోవాల్సింది ఉంటే నేర్చుకుంటా, నేను నిత్య**

**విద్యార్థినేనని కార్యకర్తలకు స్పష్టం చేసిన సీఎం**



నేనేమైనా నేర్చుకోవాల్సింది ఉందా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తాను నిత్య విద్యార్థినేనని కార్యకర్తలకు స్పష్టం చేశారు. 40ఏళ్ల అనుభవం ఉన్నా నేటి ట్రెండ్‌కు తగ్గట్టు కొత్త విషయాలు ఉంటే నేర్చుకుంటానన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు పాము ఎంత చిన్నదైనా పెద్ద కర్రతోనే కొట్టాలన్న సామెతను గుర్తుచేశారు. ప్రత్యర్థుల కుట్రల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. మెగా డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని గట్టి కౌంటర్లతో అడ్డుకున్నామని వివరించారు.కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, వారిని భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడానికే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఎన్టీఆర్ భవన్‌లో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందన్నారు. ఇదే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు కూడా అంగీకరిస్తున్నాయని తెలిపారు. డీఎస్సీపై ప్రత్యర్థులు కావాలని చేసిన దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా తిప్పికొట్టి వారి నోళ్లు మూయించామన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలను వివరిస్తే ప్రజలే కుట్రలను ఛేదిస్తారన్నారు. కర్నూలులో ఉపాధ్యాయులు నిర్వహించిన ర్యాలీనే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు.సాన్నిహిత్యం పెంచుకునేందుకు: కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన పురోగతిని ప్రతి ఇంటికీ వివరించాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూనే ప్రత్యర్థి పార్టీల కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన సంక్షేమ, అభివృద్ధి రంగాలను తిరిగి పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు సమగ్రంగా వివరించి చెప్పాలన్నారు. చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే, ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాన్ని నిజమని నమ్మే ప్రమాదం ఉందన్నారు. శ్రేణులతో మరింత సాన్నిహిత్యాన్ని పెంచుకునేందుకే 'కాఫీ కబుర్లు' వంటి వినూత్న వేదిక ద్వారా నేరుగా మాట్లాడే అవకాశం కల్పించామన్నారు. పార్టీ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించే నేతలపై కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యకర్తల శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలను విస్మరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి నియామకంపైనా విడిగా సమీక్షించారు. లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, అసెంబ్లీ పరిశీలకుడు కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని స్థాయిల్లోని స్థానిక నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన నేతను ఇన్‌ఛార్జిగా ఎంపిక చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టం చేశారు.

# అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదం

**20 మందికి తీవ్ర గాయాలు**

**బ్రిడ్జిపై నుంచి పడిన ట్రావెల్స్ బస్సు, ఐషర్ వాహనం**

**20 మందికి తీవ్ర గాయాలు, డ్రైవర్ పరిస్థితి విషమం**



అనంతపురం జిల్లా పామిడి మండలం పొగురూరు సమీపంలో జాతీయ రహదారిపై ఈ రోజు (ఆదివారం) తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం జరిగింది. పొగురూరు బ్రిడ్జిపై వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఐషర్ వాహనం ఢీ కొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు వాహనాలు బ్రిడ్జిపై నుంచి పడిపోయాయి. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 20 మందికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను బయటకు తీసి సమీపంలోని పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి షాక్

**చెక్ బౌన్స్ కేసులో నాన్-బెయిలబుల్ వారెంట్**

**రూ. 34 లక్షల చెక్ బౌన్స్ కేసులో దోషిగా నిర్ధారించిన హైదరాబాద్ కోర్టు**

**తీర్పు సమయంలో కోర్టుకు హాజరుకానందున వారెంట్ జారీ**

**పోలీసులు అరెస్టు చేసి హాజరుపరిచిన తర్వాత శిక్ష ఖరారు**

**2014 నాటి కేసులో తాజాగా వెలువడిన తీర్పు**



బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి హైదరాబాద్ కోర్టులో చుక్కెదురైంది. దాదాపు దశాబ్ద కాలం నాటి చెక్ బౌన్స్ కేసులో ఆయనను దోషిగా నిర్ధారిస్తూ, న్యాయస్థానం నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.ఇంటెల్లిడెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు సంబంధించిన రూ. 34.23 లక్షల చెక్ బౌన్స్ కేసులో ఈ తీర్పు వెలువడింది. 2015లో రోహిత్ రెడ్డి ఆ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్న సమయంలో, సంస్థ వనరులను తన వ్యక్తిగత వ్యాపారాలకు వినియోగించి నష్టం కలిగించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ వివాద పరిష్కారానికి ఇరుపక్షాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంలో భాగంగా 2014 సెప్టెంబర్ 25న రోహిత్ రెడ్డి సదరు సంస్థకు చెక్కును అందజేశారు.అయితే, ఖాతాలో సరిపడా నిధులు లేకపోవడంతో ఆ చెక్ 2014 అక్టోబర్, డిసెంబర్ మధ్య మూడుసార్లు బౌన్స్ అయింది. దీనిపై సంస్థ పంపిన లీగల్ నోటీసులకు రోహిత్ రెడ్డి స్పందించకపోవడంతో వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ జరిపిన హైదరాబాద్ మొదటి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (మున్సిపల్ కోర్టు), నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ సెక్షన్ 138 కింద రోహిత్ రెడ్డిని దోషిగా నిర్ధారించింది.తీర్పు వెలువడే సమయంలో రోహిత్ రెడ్డి కోర్టుకు హాజరుకాకపోవడంతో న్యాయమూర్తి ఆయనపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచిన అనంతరం శిక్షాకాలాన్ని ఖరారు చేయనున్నారు.

# ట్రాఫిక్‌కు చెక్ పెట్టేందుకు టీమార్స్

**గ్రేహౌండ్స్, ఆక్టోపస్ సిబ్బంది కేటాయింపు!**

**టీజీసీఎస్‌బీ ఈగల్ తరహాలో త్వరలోనే సరికొత్త బ్యూరో**

**900 మంది పోలీసులతో రోడ్డు భద్రతకు ప్రాధాన్యం**

**ట్రాఫిక్ చలానాల్లో 50 శాతం నిధులు కేటాయించే అవకాశం**

**ప్రభుత్వానికి చేరిన ప్రతిపాదనలు**



తెలంగాణలో మాదకద్రవ్యాల కట్టడికి ఈగల్, సైబర్ నేరాల నియంత్రణకు టీజీసీఎస్‌బీ ఇప్పుడు ఈ కోవలోనే తెలంగాణలో మరో సరికొత్త డిపార్ట్‌మెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో(టీమార్స్) అందుబాటులోకి రాబోతోంది. ట్రాఫిక్ ఇక్కట్ల పరిష్కారం కోసం పోలీస్ ఉన్నతాధికారుల ఆలోచనల నుంచి ఈ విభాగం ఏర్పడనుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ట్రాఫిక్ విభాగాలు ఏ పోలీస్ యూనిట్‌కు అవే ప్రత్యేకంగా ఉన్నాయే తప్ప రాష్ట్రమంతటా ఒకే విధంగా లేవు. టీజీసీఎస్‌బీ, ఈగల్ మాదిరిగా రాష్ట్ర స్థాయి నుంచి మానిటరింగ్ లేదు.రాజధాని హైదరాబాద్ ప్రాంతంలో తరచూ ట్రాఫిక్ ఇక్కట్లతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తన వాహనశ్రేణికి ట్రాఫిక్ విభాగం ఇచ్చే గ్రీన్‌ఛానల్ సదుపాయాన్ని వీలైనంత తక్కువ సమయానికి కుదించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఏటా సుమారు 7 వేల మరణాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రోడ్డు భద్రతతోపాటు ట్రాఫిక్ ఇబ్బందుల పరిష్కారం దిశగా పోలీస్ ఉన్నతాధికారులు ఈ కొత్త బ్యూరోను తీసుకురావాలని ప్రతిపాదించారు. ప్రభుత్వం వద్దకు చేరిన ప్రతిపాదనల ఫైల్‌కు ఆమోదం లభిస్తే ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉల్లంఘనలకు పాల్పడిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు చలానాలను విధిస్తుండగా మరోపక్క సిగ్నళ్లు సరిగ్గా పనిచేయకపోవడం జీబ్రా క్రాసింగ్‌లు, స్టాప్ లైన్లు తరచూ చెరిగి స్పష్టంగా కనిపించకపోవడం గుంతల రోడ్లు తదితర ఇబ్బందులతో వారు తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి మున్సిపల్, ఆర్అండ్‌బీ శాఖల మధ్య కోఆర్డినేషన్ లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. కొత్త బ్యూరోను ఏర్పాటు చేసే క్రమంలో నిధుల సమీకరణకు ఉన్నతాధికారులు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఏటా రూ.400 కోట్ల నుంచి రూ.600 కోట్ల మేర ట్రాఫిక్ చలానాల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతోంది. అందులో ఒక్క రూపాయి కూడా ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు రావడం లేదు. ఇకపై ఇందులో 50 శాతం మేర ట్రాఫిక్ విభాగానికి కేటాయించాలని పోలీస్ ఉన్నతాధికారులు ప్రతిపాదించారు.కొత్త ట్రాఫిక్ బ్యూరో అదనపు డీజీపీ లేదా ఐజీ ర్యాంకు అధికారి బాస్‌గా ఏర్పాటు కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 900 మంది సిబ్బందికి ప్రత్యేకంగా ట్రాఫిక్ నిర్వహణ బాధ్యతల్ని ఇవ్వనున్నారు. ఇటీవలే మావోయిస్టుల ప్రభావం తగ్గడంతో గ్రేహౌండ్స్, ఆక్టోపస్‌ల నుంచి కొంత మందిని వెనక్కి రప్పించారు. ఆ సిబ్బందిని ఇప్పుడు ఈ కొత్త ట్రాఫిక్ విభాగానికి కేటాయించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనల అమలులో ఒకే తరహా పాలసీ పాటించనున్నారు.

**హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య ఇలా**

రాజధాని రోడ్లపై రోజూ సుమారు 95 లక్షల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి.

రోజుకు కొత్తగా దాదాపు 1,500 వాహనాల వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.

ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే ఏకంగా 40.73 లక్షల వాహనాలు ఉన్నాయి.

కేవలం 217 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణమున్న ఈ జిల్లాలో ఒక్కో చదరపు కిలో మీటరుకు 18,770 వాహనాలున్నాయి.

# బోనమెత్తిన భాగ్యనగరం - లాల్‌దర్వాజలో భక్తుల కోలాహలం

**ఘనంగా లాల్‌దర్వాజా సింహవాహిని**

**మహంకాళి అమ్మవారి బోనాలు**

**తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక**

**పూజలు, అభిషేకాలు, అలంకరణ**

**డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాలతో**

**మార్మోగుతున్న లాల్‌దర్వాజా**




భాగ్యనగరం బోనమెత్తింది. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరతో నగరమంతా ప్రత్యేకశోభ నెలకొంది. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం 4.30 గంటల నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దేవాలయం తరపున తొలి బోనాన్ని సమర్పించారు. బోనాల సందర్భంగా ఉదయం 6 గంటల నుంచే అమ్మవారికి భక్తులు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరపున 10.30 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. ఉదయం నుంచి రాత్రి 10.30 గంటల వరకు అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం, చీర, సారె సమర్పణలు ఉంటాయి. సాయంత్రం అమ్మవారి శాంతి కళ్యాణం కార్యక్రమం ఉంటుంది.ఏటా ఆషాఢమాసంలో బోనాల జాతరతో సింహవాహిని అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల్లో భక్తులు పోటెత్తున్నారు. దాదాపు ఐదు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రధాన 8 దేవాలయాలతో పాటు లాల్ దర్వాజాలోని మూడు వేల చిన్న దేవాలయాల్లో అమ్మవారికి బోనాన్ని సమర్పించనున్నారు. అన్నిశాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, 2500 భారీ పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల కోసం 6 క్యూలైన్‌లు ఏర్పాటు చేసి దర్శనం కల్పిస్తున్నారు. బోనం తీసుకొచ్చే వారికి ప్రత్యేకంగా క్యూలైన్ ఏర్పాటు చేశారు. లాల్ దర్వాజా అమ్మవారి ఆలయ ఆవరణ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు, వీఐపీలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టారు. అంబులెన్స్, వాటర్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. జోగినిలు ముందస్తు సమాచారం ఇస్తే అసౌకర్యం లేకుండా దర్శనం కల్పించనున్నారు. సోమవారం రంగం భవిష్యవాణి కార్యక్రమం, పోతురాజుల విన్యాసాలు, భవాని రథయాత్ర జరగనున్నాయి.

# ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ దరఖాస్తుకు మరో రెండు రోజులే గడువు

**జీహెచ్ఎంసీ పరిధిలో 7,680 ఎల్ఐజీ ఇళ్ల కేటాయింపు**

**ఈ నెల 30న కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక**

**లాటరీలో రానివారికి డిపాజిట్ సొమ్ము పూర్తిగా వాపసు**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉందని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, కమిషనర్ వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అర్హులైన పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.జీహెచ్ఎంసీ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మించనున్న 7,680 ఎల్ఐజీ ఇళ్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తోంది. దరఖాస్తుల సమర్పణకు ఆగస్టు 10 (సోమవారం) ఆఖరు తేదీ అని అధికారులు తెలిపారు. శనివారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35,125 దరఖాస్తులు వచ్చినట్లు వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒక్కో ఫ్లాట్ నిర్మాణ వ్యయం రూ. 11 లక్షలు కాగా, ప్రభుత్వం రూ. 5 లక్షల సబ్సిడీ అందిస్తోంది.వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఆగస్టు 30న కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. లాటరీలో ఎంపికైన వారికి ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. లాటరీలో ఇల్లు కేటాయించని దరఖాస్తుదారులు చెల్లించిన రూ. 10,000 డిపాజిట్ ఫీజును తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. ఆసక్తి కలిగిన అర్హులు మీసేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# హైదరాబాద్ మియాపూర్‌లో పేలిన బెలూన్ సిలిండర్.. నలుగురికి గాయాలు

**మియాపూర్ జీఎస్ఎం మాల్ వద్ద పేలిన బెలూన్ గ్యాస్ సిలిండర్**

**ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు**

**గాయపడిన వారిలో ఐస్ క్రీమ్ బండి యువకుడి పరిస్థితి విషమం**



హైదరాబాద్‌లోని మియాపూర్ పరిధిలో శనివారం గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక జీఎస్ఎం మాల్ సమీపంలో బెలూన్లలో గ్యాస్ నింపేందుకు ఉపయోగించే సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం రేగింది.మాల్ వద్ద బెలూన్లు విక్రయించే వ్యక్తి వద్ద ఉన్న సిలిండర్ పేలడంతో సమీపంలో ఉన్న నలుగురు గాయపడ్డారు. వీరిలో ఐస్ క్రీమ్ బండి నడుపుకునే ఓ యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అతడిని వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒక కళాశాల విద్యార్థిని, ఒక ఐటీ ఉద్యోగినితో పాటు మరో వ్యక్తి ఉన్నట్లు స్థానికులు పేర్కొన్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# కలబందతో మెరిసే అందం మీ సొంతం ఎలా వాడాలంటే



అలోవెరాలో  విటమిన్లు , ఫోలిక్ యాసిడ్, కోలిన్, %దీ1, దీ2, దీ3, దీ6, దీ%12 విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, క్రోమియం, సెలీనియం, సోడియం, ఐరన్, పొటాషియం వంటి దాదాపు 20 రకాల ఖనిజాలు ఉంటాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ఆయుర్వేదంలో కలబందకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో వ్యాధుల నివారణకు దీనిని ఔషధంగా వినియోగిస్తారు. కాబట్టి అలోవెరా జెల్ ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..అలోవెరా జెల్ ముఖంపై ఫైన్ లైన్స్ సమస్య నుంచి బయటపడటానికి సులభమైన పరిష్కారం. దీన్ని చేతులు, ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంలో కొల్లాజెన్ స్థాయిలు పెరిగి చర్మం మెరుస్తుంది. దీన్ని రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.అలోవెరా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల దద్దుర్లు, ముఖం వాపు నుండి ఉపశమనం పొందవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల సూర్యకిరణాలు చర్మంపై ప్రభావం చూపవు. బయట ఎక్కువ పని చేసే వారు ఇంటికి వచ్చిన తర్వాత అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

# గ్రీన్ టీతో మెదడు చురుకుదనం



గ్రీన్ టీ ఆరోగ్యకరం అనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే గ్రీన్ టీలోని సహజసిద్ధ మూలకాలు అల్జీమర్స్ నుంచి మెదడుకు రక్షణ కల్పిస్తాయనే ఒక అధ్యయనం తాజాగా వెలుగులోకొచ్చింది.గ్రీన్ టీలోని నికోటినమైడ్, ఎపిగాలోక్టేకిన్ గాలేట్ అనే రెండు సహజసిద్ధ మూలకాలు మెదడులోని పాత కణాలు కొత్త వాటిలా చురుగ్గా పని చేసేందుకు దోహదపడతాయని క్యాలిఫోర్నియా విశ్వవిద్యాలయ పరిశోధకులు కనిపెట్టారు. ఈ రెండు మూలకాలు, నష్ట నివారణలో తోడ్పడే జిటిపి అనే కీలక శక్తి అణువులను పునరుద్ధరిస్తాయని వారు పేర్కొంటున్నారు. ఈ ప్రయోగాన్ని వయసు పైబడిన ఎలుకల మీద చేపట్టినప్పుడు, అల్జీమర్స్ వ్యాధితో ముడిపడి ఉన్న అమైలాయిడ్ బీటా అనే ప్రొటీన్ మోతాదు తగ్గడాన్ని పరిశోధకులు గుర్తించారు. సాధారణంగా మనుషులకు వయసు పైబడినప్పుడు, మెదడు కణాలు శక్తిని కోల్పోతూ ఉంటాయి. ఆ కణాలను గ్రీన్ టీలోని రెండు సహజసిద్ధ మూలకాలతో చికిత్స చేసినప్పుడు, కేవలం 24 గంటల్లోనే, శక్తిమోతాదులు పెరిగి, మెదడులో 'ఆటొఫజీ' ఊపందుకుంటోంది. ఈ చికిత్స ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా తగ్గిస్తుంది. గతంలో అల్జీమర్స్ పరిశోధనల్లో, మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో జిటిపి పాత్రకున్న ప్రాధాన్యాన్ని పరిశోధకులు పెద్దగా పట్టించుకోలేదు. తాజా అధ్యయనంలో వాటిని బలపరుచుకునే మార్గం తెలిసింది కాబట్టి గ్రీన్ టీతో మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా అల్జీమర్స్‌కు అడ్డుకట్ట వేయగలిగే మార్గం సుగమం అయింది.

# డ్రాగన్ ఫ్రూట్ ఉపయోగాలెన్నో



గులాబీ రంగులో ఆకర్షణీయంగా, చూడగానే తినేయాలనిపించేలా ఉంటుంది డ్రాగన్ ఫ్రూట్. ఈ పండులో అనేక పోషకాల ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఆ వివరాల గురించి తెలుసుకుందాం.డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వలన జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపుబ్బరం వంటివి తగ్గుతాయి.ఈ పండులో ఐరన్ కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. అది ఎర్రరక్తణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను దూరం చేస్తుంది.ఇందులోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. అలాగే కొల్లాజన్ ఉత్పత్తిని పెంచి అందాన్ని కాపాడుతుంది.దీనిలోని మెగ్నీషియం, క్యాల్షియంలు ఎముకల దృఢత్వానికి దోహదం చేస్తాయి.డ్రాగన్ ఫ్రూట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిస్ యాసిడ్‌లు రక్తంలో చక్కెరస్థాయులను నియంత్రించడంలో సహాయపడతాయి.

## గుండె జబ్బుల బారిన పడొద్దంటే
# మీ వంటలో ఈ మార్పు తప్పక చేయండి



ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిలో చాలా మరణాలకు రక్తంలో కొవ్వు పేరుకుపోవడమే ప్రధాన కారణం అవుతోంది. మరి రక్తంలో కొవ్వు పేరుకోకూడదు అంటే మన ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా మనం వాడే వంట నూనె విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యం కచ్చితంగా మనం ఇంట్లో ఏ వంట నూనె ఉపయోగిస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అదేవిధంగా నూనె రకం ఏదైనా సరే దాన్ని ఎక్కువగా వినియోగించడం కూడా మన గుండె ఆరోగ్యానికి కీడు చేస్తుంది. నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల ముందుగా అధిక రక్తపోటు వచ్చి ఆ తర్వాత గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్లకు దారి తీస్తుంది. కాబట్టి మనం వంట నూనె రకంపైన మాత్రమేగాకుండా వంటల్లో వినియోగించే నూనె మోతాదు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని మేలైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నూనె విషయంలో వంటలో మార్పు చేయకపోతే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొన్ని నూనెలు చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడతాయని, వాటిని తీసుకోవడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. వేరుశెనగ నూనెతో కొలెస్ట్రాల్ పెరుగుతుందని అంటారు. కానీ ఇది అపోహ అని నిపుణులు అంటున్నారు.వేరుశనగ నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. వేరుశనగ నూనెలో విటమిన్ ఇ, ఫైటోస్టెరాల్ అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అధిక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నెలల తరబడి ఒకే నూనెను కాకుండా.. రెండు నెలలకు ఒకసారి నూనె రకాన్ని మారిస్తే బాగుంటుంది. అదేవిధంగా అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవిసె నూనెను వంటల్లో వాడితే శరీరంలో కొలెస్ట్రాల్‌తోపాటు మంట తగ్గుతుంది. అయితే అవిసె నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద మరిగించినా, ఫ్రిజ్‌లో పెట్టి కూల్ చేసినా దాని సహజ లక్షణాన్ని కోల్పోతుంది. కాబట్టి అలాంటి పొరపాటు చేయకూడదు.ఆలివ్ నూనె కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మన దేశంలో ఆలివ్ నూనె ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దానిని మధ్యప్రాచ్యం, మధ్యధరా దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి భారత్‌లో ఆలివ్ నూనె ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమతను బట్టి అరుదుగానైనా ఆలివ్ నూనెను వంటలో భాగం చేసుకోవడం ముఖ్యం. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కె ఉంటాయి. అంతేగాక ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది.

# ఫ్యాటీ లివర్ సమస్యకు అద్భుతమైన ఛూమంత్రం ఈ మూలికలు తీసుకుంటే ప్రమాదకర వ్యాధి సైతం పరార్



శరీరంలో అదనపు కేలరీలు చేరడం వల్ల, కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. వైద్య భాషలో దీనిని హెపాటిక్ స్టీటోసిస్ అంటే ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. నేటి కాలంలో చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి చాలా సాధారణమైనదిగా మారుతోంది. మధుమేహం, స్థూలకాయంతో బాధపడేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ చికిత్స వ్యాధి దశపై ఆధారపడి ఉంటుంది.ఫ్యాటీ లివర్.. మూడు దశలను కలిగి ఉంటుంది %-% గ్రేడ్ 1- హెపాటిక్ స్టీటోసిస్, గ్రేడ్ 2- నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్, గ్రేడ్ 3- సిర్రోసిస్%ో% గ్రేడ్ 1 అనేది కాలేయంలో కొవ్వు చేరడం ప్రారంభ దశ. ఇందులో 5-33 శాతం కొవ్వు కాలేయంలో పేరుకుపోతుంది. ఇందులో ఎలాంటి ప్రత్యేక లక్షణాలు కనిపించవు. ఈ దశ చాలా తీవ్రమైనది కానప్పటికీ, మీరు కాలేయంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉన్న సంకేతం. ఇంటి నివారణల ద్వారా కూడా దీనిని పూర్తిగా తిప్పికొట్టవచ్చు.అయితే.. ఫ్యాటీ లివర్ సమస్యకు కొన్ని ఆయుర్వేద చిట్కాలతో చెక్ పెట్టవచ్చు.. ముఖ్యంగా జీవనశైలిలో మార్పులతోపాటు.. కొన్ని ఇంటి నివారణ చిట్కాలను పాటిస్తే.. కొవ్వు కాలేయ వ్యాధిని నివారించవచ్చు.. ఆయుర్వేదం ప్రకారం.. మీకు గ్రేడ్ 1 ఫ్యాటీ లివర్ ఉంటే, ఈ మూలికలు దాని పెరుగుదలను ఆపడంలో, పూర్తిగా నయం చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**వీటితో ఫ్యాటీలివర్ కు చెక్ పెట్టండి..**

**తిప్పతీగ:** తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. వీటి కారణంగా, ఇది కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాలేయ పనితీరును ప్రభావితం చేసే వ్యాధులకు తిప్పతీగ ఆకులు ఇమ్యునోమోడ్యులేటర్‌గా పనిచేస్తాయి.. రోజూ అర టీస్పూన్ తిప్పతీగ పొడర్‌ని గోరువెచ్చని నీటితో కలిపి తాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.


**వెల్లుల్లి:** భారతీయ వంటగదిలో ఉపయోగించే ఈ మసాలా నిజానికి ఆయుర్వేదంలో ఉపయోగించే మూలిక. ఇందులో అల్లిసిన్, సెలీనియం ఉన్నాయి. ఇవి కాలేయాన్ని శుభ్రపరచడానికి ఎంజైమ్‌లను సక్రియం చేయడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల కొవ్వు కాలేయంలో సహాయకరంగా ఉంటుంది.

**త్రిఫల:** కొవ్వు కాలేయ వ్యాధిలో త్రిఫల వినియోగం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్.. కాలేయాన్ని శుభ్రపరిచే.. నిర్విషీకరణ చేసే సామర్థ్యం ఉసిరి, కరక్కాయ, తానికాయల మిశ్రమానికి ఉంది.. అటువంటి పరిస్థితిలో కొవ్వు కాలేయాన్ని నివారించేందుకు మీరు రోజూ అర టీస్పూన్ త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు..

**పసుపు:** పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం నుండి కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది వ్యాధుల నుంచి కాలేయాన్ని రక్షిస్తుంది. మీరు గోరువెచ్చని నీటితో ఖాళీ కడుపుతో త్రాగవచ్చు.

**(నోట్:** ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

# గాంధీజీ ఆరోగ్యం వెనుక సీక్రెట్ ఇదే ఈ డైట్ ప్లాన్ మీరు ట్రై చేస్తారా



మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకునేవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచేవారు మనదేశంలో అడుగడుగునా కనిపిస్తారు. అయితే, గాంధీజీ పాటించిన ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అనుసరించిన జీవనశైలిని అతి తక్కువమంది మాత్రమే ఫాలో అవుతుంటారు. అనారోగ్యకరమైన ఆహారం, అపసవ్య జీవనశైలితో.. నేటితరం నడి వయసులోనే వార్ధక్యాన్ని సమీపిస్తున్నది. అలాంటివాళ్లంతా.. ఏడుపదుల వయసులోనూ చలాకీగా కనిపించిన గాంధీజీ నుంచి ఎంతో నేర్చుకోవాలి. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని నమ్మే మహాత్ముడి సిద్ధాంతాలను ఒంట బట్టించుకోవాలి.మహాత్మాగాంధీ పూర్తి శాకాహారి. మితాహారి కూడా! ఆహారం విషయంలో ఆయన కచ్చితంగా ఉండేవారు. తన రోజూవారీ ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం మాత్రమే తీసుకొనేవారు. వీటిలో అధికంగా ప్రొటీన్లు, విటమిన్లు ఉంటాయి. శరీరానికి ఎంతో ఉపయోగపడతాయి. పచ్చి కూరగాయలను తినడానికి ఇష్టపడే వారు. అవికూడా సేంద్రియ పద్ధతుల్లో పండించినవే! వండటం వల్ల కూరగాయల్లోని పోషకాలు పోతాయనీ, పచ్చిగా తింటేనే వాటిలోని ప్రొటీన్లు, విటమిన్లు పూర్తిస్థాయిలో మన శరీరానికి అందుతాయని చెప్పేవారాయన. తృణధాన్యాలతో చేసిన రొట్టెలను రోజూ తప్పకుండా తినేవారు. ముఖ్యంగా సాయంత్రాల్లో కూరగాయల సలాడ్ తీసుకొనేవారు. హెర్బల్ టీ తయారీలో బెల్లం మాత్రమే వాడేవారు. చక్కెరను పక్కన పెట్టేవారు. ఆయన శాకాహారి కాబట్టి, శరీరానికి కావాల్సిన మాంసకృత్తులను పొందడానికి డ్రైఫ్రూట్స్‌ను ఆశ్రయించేవారు.

**సవ్యమైన జీవనశైలితోనే..**

గాంధీజీ ప్రతిరోజు సుమారుగా 15 కిలోమీటర్లకు పైగా నడిచేవారు. నడకను మించిన వ్యాయామం లేదనేవారు. ఇక ప్రాణాయామం.. ఆయన దినచర్యలో భాగం. సాయంత్రం వేళల్లోనూ తక్కువస్థాయి వ్యాయామాలు చేసేవారు. ధూమపానం, మద్యపానంలాంటి అనారోగ్యకరమైన అలవాట్లకు ఆయన పూర్తి వ్యతిరేకం. ఈ రెండిటినీ నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై ఇవి అధిక చెడు ప్రభావాన్ని చూపుతాయని ఎప్పుడూ చెబుతుండేవారు. పర్యావరణ పరిశుభ్రతకూ ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు గాంధీజీ. పర్యావరణం బాగుంటేనే మనిషి ఆరోగ్యం బాగుంటుందని నమ్మేవారు. వ్యక్తిగత శుభ్రతనూ కచ్చితంగా పాటించేవారు.

**రోజువారీ జీవితం..**

గాంధీజీ తన దినచర్యను గోరువెచ్చని నీటితోనే ప్రారంభించేవారు. ఇలా చేయడం వల్ల రక్త నాళాలు ఉత్తేజితం అవుతాయి. కండరాలు, అవయవాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి.అల్లం టీ లేదా హెర్బల్ టీ తాగేవారు.సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకునేవారు.భోజనానికి 20 నిమిషాల ముందు కూరగాయలు,పండ్లతో చేసిన సలాడ్ తీసుకొనేవారు.మధ్యాహ్న భోజనంలో పప్పుతోపాటు తృణధాన్యాలతో చేసిన రొట్టెలను తీసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం తినేవారు. అలాగే ఆయన భోజనంలో పెరుగు ఉండేలా చూసుకొనేవారు.సాయంత్రం పూట గ్రీన్ టీ లేదా అల్లం టీని తాగేవారు. డ్రై ఫ్రూట్స్‌ను స్నాక్స్‌గా తీసుకొనేవారు.గాంధీజీ రాత్రి భోజనం చాలా తక్కువగా ఉండేది. రాగి జావ, జొన్న అంబలి లాంటివి తాగేవారు.ఇక పడుకోడానికి 30 నిమిషాల ముందు ఆయుర్వేద మూలికలు కలిపిన కప్పు గోరువెచ్చని పాలను తీసుకునేవారు

# మళ్లీ మళ్లీ పెరిగే దంతాలు



పాల దంతాలు ఊడిపోయి, వాటి స్థానంలో శాశ్వత దంతాలొస్తాయి. ఈ రెండో దంతాలు ఊడిపోతే కట్టుడు దంతాలు మినహా మరే మార్గమూ ఉండదు. కానీ తాజాగా జపాన్ శాస్త్రవేత్తలు మూడోసారి దంతాలు పెరిగే ఒక ఔషధాన్ని సృష్టించే ప్రయత్నంలో ఉన్నారు. ఆసక్తికరమైన ఈ అంశం గురించి తెలుసుకుందాం!రెండోసారి ఊడిపోయిన శాశ్వత దంతాల స్థానంలో, చిగుళ్ల నుంచి మూడో దంతాల సెట్ పెరగడం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి. కిటానో ఆస్పత్రి మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ కట్సు టకహాషి నాయకత్వంలోని పరిశోధకుల బృందం, దంతాల పెరుగుదలకు అవరోధంగా మారుతున్న యుఎసఎజి-1 అనే జన్యు ప్రొటీన్‌ను అడ్డుకునే ఔషధాన్ని అభివృద్ధి చేసింది. ఎలుకల మీద చేపట్టిన ప్రయోగాల్లో, ఈ ప్రొటీన్‌ను అణచివేయడం ద్వారా, కొత్త దంతాల పెరుగుదల విజయవంతంగా ఊపందుకోవడాన్ని పరిశోధకులు కనిపెట్టారు. 2013 నాటికి ఈ చికిత్సను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, మనుషుల మీద కూడా ఈ ప్రయోగాలను చేపట్టడానికి పరిశోధకులు సిద్ధపడుతున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, ఎన్నో కోట్ల మందికి మూడవ దంతాల సెట్ ప్రయోజనం దక్కుతుంది. దశాబ్దాల పునరుత్పాదక పరిశోధన ఆధారంగా నిర్మితమైన సైన్స్... షార్కులు, ఏనుగుల మాదిరిగానే మనుషులు కూడా సహజసిద్ధంగా పెరిగే బహుళ దంతాల సెట్‌ను కలిగి ఉంటారని పరిశోధకులు నమ్ముతున్నారు. డెంటల్ పల్ప్, ఎముకల పునరుత్పాదకతలో కొనసాగుతున్న అభివృద్ధి ఆధారంగా... జన్యుపరమైన కారణాల రీత్యా, ప్రమాదాల్లో, లేదా వార్ధక్యంతో కోల్పోయిన దంతాలను తిరిగి మొలిపించుకునే వీలు కలుగుతుందని పరిశోధకులు అంటున్నారు.

# అమ్మల కోసమూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేస్తుందంటే



అన్నిటా మిన్నగా వినిపిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు.. కాబోయే అమ్మలు, పుట్టబోయే బిడ్డల కోసం పనిచేయనున్నది. ఐటీలో అగ్రగామి, సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగళూరు నగరం ఇందుకు వేదిక అవుతున్నది. మాతాశిశు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా బెంగళూరు మహా నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం 'ఏఐ' సాయం తీసుకుంటున్నది.'సేవ్‌మామ్' పేరుతో ఏఐ ఆధారిత పైలట్ ప్రాజెక్టు ఇటీవలే ప్రారంభమైంది. దీని ద్వారా నగరంలోని గర్భిణులు, నవజాత శిశువులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నది. సురక్షితమైన ప్రసవాలు జరిగేలా చూసుకోవడానికి ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 300 మంది గర్భిణులు పేర్లను నమోదు చేసుకోగా.. వీరిలో 15 మంది హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్నవారిని గుర్తించారు.వీరికి పూసల దండలను పోలిన ఏఐ ఆధారిత స్మార్ట్ గ్యాడ్జెట్లను అందించనున్నారు. ఈ స్మార్ట్ గ్యాడ్జెట్లు స్థానిక ఆశా కార్యకర్తలు మొదలుకొని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ క్లినిక్‌లతో అనుసంధానమై ఉంటాయి. ఇవి ప్రసవం అయ్యేవరకూ గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తాయి. వారు ఎప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్లాలో, ఎలాంటి పరీక్షలు చేయించుకోవాలో చెబుతాయి.పరీక్షల ఫలితాలను కూడా ట్రాక్ చేస్తాయి. ఏదైనా ఇబ్బంది తలెత్తినప్పుడు స్థానిక ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులకు సందేశాలు పంపుతాయి. ఇలా.. గర్భిణులతోపాటు వారికి పుట్టిన శిశువుల సంరక్షణ కోసం వెయ్యి రోజులపాటు ఫాలోఅప్ సేవలు అందిస్తాయి. డెలివరీ తర్వాత కూడా.. శిశువులను మానిటర్ చేస్తూ, ఎప్పుడెప్పుడు టీకాలు వేయించాలో కూడా చెబుతాయి. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం సత్ఫలితాలను అందిస్తే.. మరింత విస్తృతంగా ఉపయోగించే యోచనలో ఉన్నారు అధికారులు.

## కలబందతో మెరిసే అందం మీ సొంతం ఎలా వాడాలంటే



అలోవెరాలో విటమిన్లు , ఫోలిక్ యాసిడ్, కోలిన్, %దీ1, దీ2, దీ3, దీ6, దీ%12 విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, క్రోమియం, సెలీనియం, సోడియం, ఐరన్, పొటాషియం వంటి దాదాపు 20 రకాల ఖనిజాలు ఉంటాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ఆయుర్వేదంలో కలబందకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో వ్యాధుల నివారణకు దీనిని ఔషధంగా వినియోగిస్తారు. కాబట్టి అలోవెరా జెల్ ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..

**అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

అలోవెరా జెల్ ముఖంపై ఫైన్ లైన్స్ సమస్య నుంచి బయటపడటానికి సులభమైన పరిష్కారం. దీన్ని చేతులు, ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంలో కొల్లాజెన్ స్థాయిలు పెరిగి చర్మం మెరుస్తుంది. దీన్ని రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.

**సూర్య కిరణాల నుంచి రక్షణ**

అలోవెరా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల దద్దుర్లు, ముఖం వాపు నుండి ఉపశమనం పొందవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల సూర్యకిరణాలు చర్మంపై ప్రభావం చూపవు. బయట ఎక్కువ పని చేసే వారు ఇంటికి వచ్చిన తర్వాత అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

### గుండె జబ్బుల బారిన పడొద్దంటే

## మీ వంటలో ఈ మార్పు తప్పక చేయండి



ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిలో చాలా మరణాలకు రక్తంలో కొవ్వు పేరుకుపోవడమే ప్రధాన కారణం అవుతోంది. మరి రక్తంలో కొవ్వు పేరుకోకూడదు అంటే మన ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా మనం వాడే వంట నూనె విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యం కచ్చితంగా మనం ఇంట్లో ఏ వంట నూనె ఉపయోగిస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అదేవిధంగా నూనె రకం ఏదైనా సరే దాన్ని ఎక్కువగా వినియోగించడం కూడా మన గుండె ఆరోగ్యానికి కీడు చేస్తుంది. నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల ముందుగా అధిక రక్తపోటు వచ్చి ఆ తర్వాత గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్లకు దారి తీస్తుంది. కాబట్టి మనం వంట నూనె రకంపైన మాత్రమేగాకుండా వంటల్లో వినియోగించే నూనె మోతాదు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని మేలైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నూనె విషయంలో వంటలో మార్పు చేయకపోతే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొన్ని నూనెలు చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడతాయని, వాటిని తీసుకోవడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. వేరుశెనగ నూనెతో కొలెస్ట్రాల్ పెరుగుతుందని అంటారు. కానీ ఇది అపోహ అని నిపుణులు అంటున్నారు.వేరుశనగ నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. వేరుశనగ నూనెలో విటమిన్ ఇ, ఫైటోస్టెరాల్ అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అధిక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నెలల తరబడి ఒకే నూనెను కాకుండా.. రెండు నెలలకు ఒకసారి నూనె రకాన్ని మారిస్తే బాగుంటుంది. అదేవిధంగా అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవిసె నూనెను వంటల్లో వాడితే శరీరంలో కొలెస్ట్రాల్‌తోపాటు మంట తగ్గుతుంది. అయితే అవిసె నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద మరిగించినా, ఫ్రిజ్‌లో పెట్టి కూల్ చేసినా దాని సహజ లక్షణాన్ని కోల్పోతుంది. కాబట్టి అలాంటి పొరపాటు చేయకూడదు.ఆలివ్ నూనె కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మన దేశంలో ఆలివ్ నూనె ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దానిని మధ్యప్రాచ్యం, మధ్యధరా దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి భారత్‌లో ఆలివ్ నూనె ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమతను బట్టి అరుదుగానైనా ఆలివ్ నూనెను వంటలో భాగం చేసుకోవడం ముఖ్యం. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కె ఉంటాయి. అంతేగాక ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది.

## మళ్లీ మళ్లీ పెరిగే దంతాలు



పాల దంతాలు ఊడిపోయి, వాటి స్థానంలో శాశ్వత దంతాలొస్తాయి. ఈ రెండో దంతాలు ఊడిపోతే కట్టుడు దంతాలు మినహా మరే మార్గమూ ఉండదు. కానీ తాజాగా జపాన్ శాస్త్రవేత్తలు మూడోసారి దంతాలు పెరిగే ఒక ఔషధాన్ని సృష్టించే ప్రయత్నంలో ఉన్నారు. ఆసక్తికరమైన ఈ అంశం గురించి తెలుసుకుందాం!రెండోసారి ఊడిపోయిన శాశ్వత దంతాల స్థానంలో, చిగుళ్ల నుంచి మూడో దంతాల సెట్ పెరగడం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి. కిటానో ఆస్పత్రి మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ కట్సు టకహాషి నాయకత్వంలోని పరిశోధకుల బృందం, దంతాల పెరుగుదలకు అవరోధంగా మారుతున్న యుఎస్ఎజి-1 అనే జన్యు ప్రొటీన్‌ను అడ్డుకునే ఔషధాన్ని అభివృద్ధి చేసింది. ఎలుకల మీద చేపట్టిన ప్రయోగాల్లో, ఈ ప్రొటీన్‌ను అణచివేయడం ద్వారా, కొత్త దంతాల పెరుగుదల విజయవంతంగా ఊపందుకోవడాన్ని పరిశోధకులు కనిపెట్టారు. 2013 నాటికి ఈ చికిత్సను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, మనుషుల మీద కూడా ఈ ప్రయోగాలను చేపట్టడానికి పరిశోధకులు సిద్ధపడుతున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, ఎన్నో కోట్ల మందికి మూడవ దంతాల సెట్ ప్రయోజనం దక్కుతుంది. దశాబ్దాల పునరుత్పాదక పరిశోధన ఆధారంగా నిర్మితమైన సైన్స్... షార్కులు, ఏనుగుల మాదిరిగానే మనుషులు కూడా సహజసిద్ధంగా పెరిగే బహుళ దంతాల సెట్‌ను కలిగి ఉంటారని పరిశోధకులు నమ్ముతున్నారు. డెంటల్ పల్ప్, ఎముకల పునరుత్పాదకతలో కొనసాగుతున్న అభివృద్ధి ఆధారంగా... జన్యుపరమైన కారణాల రీత్యా, ప్రమాదాల్లో, లేదా వార్ధక్యంతో కోల్పోయిన దంతాలను తిరిగి మొలిపించుకునే వీలు కలుగుతుందని పరిశోధకులు అంటున్నారు.

# మొండి పుండ్లకు జెల్ చికిత్స!
# తాజా అధ్యయనంలో కీలక విషయాలు!

### పుండు మానడంలో ఆక్సిజన్‌ది కీలక పాత్ర
### పరిశోధకులు ఏం చెప్తున్నారంటే!



ఎంతకీ మానని మొండి పుండ్లు పెద్ద సమస్య. వీటికి చికిత్స చేయటం చాలా కష్టం. ఒకవేళ పుండ్లు మానకపోతే పాదాలు, వేళ్లు తొలగించాల్సిన పరిస్థితీ తలెత్తుతుంది. రోజు రోజుకీ వృద్ధులు, డయాబెటిస్ బాధితుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మొండి పుండ్ల కొత్త చికిత్సలకూ ప్రాధాన్యం ఏర్పడుతోంది. దీని విషయంలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, రివర్‌సైడ్ రూపొందించిన జెల్ పట్టీ వ్యవస్థ కొత్త ఆశలు రేపుతోంది. గాయమైన చోట లేదా పుండ్లు ఉన్న చోట నిరంతరం ఆక్సిజన్ సరఫరా చేయటం ద్వారా పుండ్లు మానేలా చేయటం దీని ప్రత్యేకత. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

**ఆక్సిజన్ పాత్ర :** మామూలుగా నాలుగు వారాల్లోపు నయం కాని పుండ్లను మొండిపుండ్లుగా భావిస్తుంటారు. ఈ రకం పుండ్లు నెలల కొద్దీ మానకుండా వేధిస్తుంటాయి. వీటితో ఇన్‌ఫెక్షన్ ఎక్కువ కావటం, హాస్పిటల్‌లో చేరాల్సి రావటం వంటి జరుగుతుంటాయి. కొన్ని సార్లు కాళ్లూ, చేతుల వంటివి తొలగించాల్సిన పరిస్థితీ కూడా ఏర్పడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా సుమారు 1.2 కోట్ల మంది మొండి పుండ్ల బారినపడుతున్నారని నివేదికలు అంచనా వేస్తున్నాయి. వీరిలో సుమారు 20 శాతం మందికి పాదాలు, వేళ్ల వంటివి తొలగించాల్సిన పరిస్థితి తలెత్తుతుందని పేర్కొన్నాయి. పుండ్లు మానకపోవటానికి ఒక ప్రధాన కారణం.. ఆ భాగానికి తగినంతగా, స్థిరంగా ఆక్సిజన్ అందకపోవటమే అంటున్నారు నిపుణులు.సాధారణంగా పుండు 4 దశలు ద్వారా మానుతుం టున్నారు నిపుణులు. ముందు వాపు ప్రక్రియ తలెత్తుతుందని, ఆ తర్వాత కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయని పేర్కొంటున్నారు. అనంతరం కణజాలం తిరిగి కుదురుకుంటుందని తెలియజేస్తున్నారు. ఆఖరికి కొత్త కణజాలం ఏర్పడుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో అన్ని దశల్లోనూ ఆక్సిజన్ పాత్ర కీలకమంటున్నారు. ఆక్సిజన్ తగినంత అందకపోతే వాపు ప్రక్రియ ఎక్కువ కాలం కొనసాగుతుందని చెబుతున్నారు. ఇది బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి, ఇన్‌ఫెక్షన్ తలెత్తటానికి అనువైన వాతావరణం కల్పిస్తుందని తెలియజేస్తున్నారు. మరోవైపు కణజాలం తిరిగి కోలుకునే ప్రక్రియ కూడా నిలిచిపోతుందని వెల్లడిస్తున్నారు. దెబ్బతిన్న కణజాలం లోతుల్లోకి ఆక్సిజన్ చేరకపోతే మరింత సమస్యంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. దీన్ని పరిష్కరించటానికే ఖజ= పరిశోధకులు కొత్త జెల్ వ్యవస్థను రూపొందించారు. మెత్తగా, మృదువుగా ఉండే ఇది గాయమైన భాగం వద్దే నిరంతరం నేరుగా ఆక్సిజన్‌ను సృష్టిస్తుందంటున్నారు పరిశోధకులు.

**ఎలా పనిచేస్తుంది :** జెల్ పట్టీలో నీరు, కొలిన్ ఆధారిత ద్రవం ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. యాంటీ బ్యాక్టీరియా గుణం గల కొలిన్ ఆధారిత ద్రవం సురక్షితమైందని, తనకు తానే క్షీణిస్తుందని అంటున్నారు. వినికిడి సాధనాల్లో ఉండేటువంటి చిన్న బ్యాటరీతో అనుసంధానమైనప్పుడు ఈ వ్యవస్థ చిన్న విద్యుత్ రసాయన పరికరంగా మారుతుందని పేర్కొంటున్నారు. అప్పుడు నీటి అణువులు విడిపోయి నెమ్మదిగా, అవసరమైనంత మేరకు ఆక్సిజన్ పుట్టుకొస్తూ ఉంటుందని వివరిస్తున్నారు. ద్రవాలను పీల్చుకునే లేదా యాంటీ మైక్రోబియల్ పదార్థాలతో కూడిన సంప్రదాయ పుండ్ల పట్టీల మాదిరిగా కాకుండా ఇది ఆక్సిజన్ లేమి సమస్యను పరిష్కరించటం ద్వారా పనిచేస్తుందని తెలియజేస్తున్నారు. ముందుగా పుండు ఆకారాన్ని కచ్చితంగా మార్చి, ఆక్సిజన్ మోతాదులు తక్కువగా ఉన్నచోట పగుళ్లను పూడ్చివేస్తుందని చెబుతున్నారు. దీంతో ఇన్‌ఫెక్షన్ ముప్పు గణనీయంగా తగ్గుతుందని అంటున్నారు. నిరంతరం ఆక్సిజన్ సరఫరా కావటం వల్ల రక్తనాళాలూ త్వరగా పుట్టుకొస్తాయని, ఫలితంగా పుండు వేగంగా మానుతుందని సూచిస్తున్నారు.

**ఆశాజనక ఫలితాలు :** వినూత్న జెల్ పట్టీని డయాబెటిస్ గల, వృద్ధ ఎలుకల మీద ప్రయోగించి, పరిశీలించారు పరిశోధకులు. ఎందుకంటే, వీటి పుండ్లు వృద్ధుల్లో తలెత్తే దీర్ఘకాల పుండ్లనే పోలి ఉన్నాయంటున్నారు. చికిత్స చేయకపోతే పుండు మానదని, ప్రాణాంతకంగానూ పరిణమిస్తుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, ఎలుకలకు వారానికి ఒకోసారి పట్టీని మార్చుతూ, సుమారు 23 రోజుల పాటు చికిత్స చేశారని వివరిస్తున్నారు. అన్నీ జీవించి ఉన్నాయని తెలియజేస్తున్నారు. తద్వారా పట్టీ మంచి ఫలితం చూపుతున్నట్టు దీని ద్వారా రుజువైందని చెబుతున్నారు. ల్యాబ్‌లో కణజాలాలు, అవయవాలను వృద్ధి చేయటంలోనూ ఆక్సిజన్, పోషకాలు అందేలా చూడటం కీలకమంటున్నారు. ఇలాంటి వాటికీ జెల్ పట్టీ ఉపయోగపడగలదని భావిస్తున్నారు.

# గ్రీన్ టీతో మెదడు చురుకుదనం



గ్రీన్ టీ ఆరోగ్యకరం అనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే గ్రీన్ టీలోని సహజసిద్ధ మూలకాలు అల్జీమర్స్ నుంచి మెదడుకు రక్షణ కల్పిస్తాయనే ఒక అధ్యయనం తాజాగా వెలుగులోకొచ్చింది.గ్రీన్ టీలోని నికోటినమైడ్, ఎపిగాలోక్టేకిన్ గాలేట్ అనే రెండు సహజసిద్ధ మూలకాలు మెదడులోని పాత కణాలు కొత్త వాటిలా చురుగ్గా పని చేసేందుకు దోహదపడతాయని క్యాలిఫోర్నియా విశ్వవిద్యాలయ పరిశోధకులు కనిపెట్టారు. ఈ రెండు మూలకాలు, నష్ట నివారణలో తోడ్పడే జిటిపి అనే కీలక శక్తి అణువులను పునరుద్ధరిస్తాయని వారు పేర్కొంటున్నారు. ఈ ప్రయోగాన్ని వయసు పైబడిన ఎలుకల మీద చేపట్టినప్పుడు, అల్జీమర్స్ వ్యాధితో ముడిపడి ఉన్న అమైలాయిడ్ బీటా అనే ప్రొటీన్ మోతాదు తగ్గడాన్ని పరిశోధకులు గుర్తించారు. సాధారణంగా మనుషులకు వయసు పైబడినప్పుడు, మెదడు కణాలు శక్తిని కోల్పోతూ ఉంటాయి. ఆ కణాలను గ్రీన్ టీలోని రెండు సహజసిద్ధ మూలకాలతో చికిత్స చేసినప్పుడు, కేవలం 24 గంటల్లోనే, శక్తిమోతాదులు పెరిగి, మెదడులో 'ఆటొఫజీ' ఊపందుకుంటోంది. ఈ చికిత్స ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా తగ్గిస్తుంది. గతంలో అల్జీమర్స్ పరిశోధనల్లో, మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో జిటిపి పాత్రకున్న ప్రాధాన్యాన్ని పరిశోధకులు పెద్దగా పట్టించుకోలేదు. తాజా అధ్యయనంలో వాటిని బలపరుచుకునే మార్గం తెలిసింది కాబట్టి గ్రీన్ టీతో మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా అల్జీమర్స్‌కు అడ్డుకట్ట వేయగలిగే మార్గం సుగమం అయింది.

# మీ గట్ హెల్త్ బాగుండాలా

### ఆహారంలో వీటిని చేర్చుకుంటే
### మేలంటున్న నిపుణులు!
### జీర్ణ సంబంధిత సమస్యలు దూరం
### చేసుకోవాలా
### ఫైబర్ ఉన్న ఆహారాలు మేలు చేస్తాయట!
### ఎందుకో వివరిస్తోన్న నిపుణులు!



మంచి జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, మానసిక స్థితి, మెటబాలిజం వంటి అంశాలలో గట్ హెల్త్ కీలక పాత్ర పోషిస్తుంది. అది ఆరోగ్యంగా ఉండాలంటే తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తినాల్సిందే. అయితే వీటితో పాటు కొంచెం పీచు పదార్థాలు తింటే గట్ ఆరోగ్యం మరింత బాగుంటుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటే గట్ హెల్త్‌కు మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!

**దోరగా ఉన్న అరటిపండ్లు :** అరటిపండ్లు, ముఖ్యంగా కొంచెం పచ్చగా ఉన్నవి, 'రెసిస్టెంట్ స్టార్చ్' అనే పీచు పదార్థాన్ని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఒక ప్రీ బయోటిక్ వలె పనిచేస్తుందని తెలియజేస్తున్నారు. అంటే, ఇది జీర్ణవ్యవస్థలోని మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని అందిస్తుందని పేర్కొంటున్నారు. అలాగే, రక్తంలోని చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి, కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగించడానికి, జీర్ణక్రియ సజావుగా సాగడానికి సహాయపడుతుందని వివరిస్తున్నారు.

**చియా గింజలు :** చియా గింజలు పరిమాణంలో చిన్నవైనప్పటికీ, పోషకాల పరంగా చాలా శక్తివంతమైనవి. వీటిలో కరిగే పీచు పదార్థం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది పేగుల్లో జెల్ వంటి పదార్థాన్ని ఏర్పరుస్తుందంటున్నారు.తద్వారా జీర్ణక్రియను నెమ్మదింపజేయడానికి, రక్తంలోని చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను పెరుగులో కలుపుకొని గానీ, రాత్రంతా నానబెట్టి గానీ లేదా స్మూతీస్‌లో కలిపి గానీ తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సామర్థ్యం మెరుగుపడుతుందట.

**పప్పుధాన్యాలు, లెగ్యూమ్స్ :** మన శరీరానికి కరిగే, కరగని పీచు పదార్థాలతో పాటు మొక్కల నుంచి లభించే ప్రోటీన్‌ను కూడా పప్పు దినుసులు అందిస్తాయంటున్నారు నిపుణులు. పప్పుధాన్యాలు, లెగ్యూమ్స్ విరేచనం సాఫీగా అయ్యేలా నియంత్రించడమే కాకుండా, పేగుల్లోని సూక్ష్మజీవులకు శక్తిని ఇస్తుందని చెబుతున్నారు. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా తోడ్పడతాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో రోజువారీ ఆహారంలో అర కప్పు నుంచి ఒక కప్పు వరకు వండిన పప్పుధాన్యాలను చేర్చుకోవడం వల్ల శరీరానికి కావలసిన పీచు పదార్థం అందుతుందని పేర్కొంటున్నారు. లిమా బీన్స్, పచ్చి బఠానీలు, శనగలు, కిడ్నీ బీన్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుందని అధ్యయనం పేర్కొంది.

**బెర్రీలు :** బెర్రీలు, ముఖ్యంగా బ్లూ బెర్రీలు, రాస్ప్‌బెర్రీలలో పీచు పదార్థంతో పాటు పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పాలీఫెనాల్స్ పేగుల్లోని సూక్ష్మజీవుల వైవిధ్యాన్ని పెంచడానికి, జీర్ణవ్యవస్థలో వాపును తగ్గించడానికి సహాయపడతాయంటున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా ప్రతిరోజూ అర కప్పు నుంచి ఒక కప్పు వరకు బెర్రీలను తీసుకోవాలని సూచిస్తున్నారు.

**నట్స్ :** వాల్‌నట్స్, పిస్తా, జీడిపప్పు, బాదం పప్పులోని పీచు పదార్థం కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇవ్వడమే కాకుండా, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు. ప్రతిరోజూ పావుకప్పు నట్స్ తీసుకోవడం వల్ల పేగుల్లోని సూక్ష్మజీవుల వైవిధ్యం పెరుగుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా, వీటిని ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు, రోజువారీ ఆహారంలో చాలా తేలికగా చేర్చుకోవచ్చుట. పిస్తా, జీడిపప్పు, బాదం.. మన గట్ మైక్రోబయోమ్‌కు ప్రత్యేకంగా సహాయపడతాయని అధ్యయనం పేర్కొంది.పేగు ఆరోగ్యానికి పీచు పదార్థం ఎందుకు అవసరం? : జీర్ణవ్యవస్థలో సమతుల్యతను కాపాడటంలో పీచు పదార్థం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడానికి, విరేచనం సాఫీగా అయ్యేలా నియంత్రించడానికి, గుండె జబ్బులు, పేగు క్యాన్సర్, టైప్ 2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. గట్ మైక్రోబయోటా వైవిధ్యాన్ని నిర్వహించడానికి ఆహారంలో ఫైబర్ కీలకమైన పోషకమని అధ్యయనం పేర్కొంది.

# గార్డెన్ సిటీకి కొత్త ఊపిరి బెంగళూరులో 3 భారీ పార్కులు





ఒకప్పుడు 'గార్డెన్ సిటీ'గా పేరుగాంచిన బెంగళూరు, గత 20 ఏళ్లలో ఒక పెద్ద కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిందనే విమర్శ చాలా కాలంగా ఉంది. ఈ విమర్శలకు చెక్ పెట్టేలా కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక ప్రకటన చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన 220వ లాల్‌బాగ్ ఫ్లవర్ షోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బెంగళూరులో పచ్చదనాన్ని పెంచేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు లాల్‌బాగ్ తరహాలోనే మరో 3 కొత్త పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త పార్కులను ఎక్కడ ఏర్పాటు చేయబోతున్నారో కూడా డీకే శివకుమార్ ఈ కార్యక్రమంలో వెల్లడించారు. వీటిలో ఒక పార్కును కేంద్ర రక్షణ శాఖకు చెందిన స్థలంలో నిర్మించనున్నారు. ఇక్కడ పార్క్ నిర్మించాలంటే కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అనుమతి తప్పనిసరి. మిగిలిన రెండు పార్కులను బెంగళూరు నగర పరిధిలోని అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. గుడ్ న్యూస్.. ఉత్తర బెంగళూరులో సొరంగ మార్గంతో తగ్గనున్న ట్రాఫిక్ ఏయే ప్రాంతాల్లో యలహంక హోబ్లీలోని గంటిగానహల్లి ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖకు చెందిన సుమారు 452 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి ప్రస్తుతం భారత వైమానిక దళం నియంత్రణలో ఉంది. ఇక నగరంలోని అటవీ ప్రాంతాల విషయానికొస్తే.. దక్షిణ బెంగళూరులోని కనకపుర రోడ్డులో ఉన్న తురహళ్లి అటవీ ప్రాంతం, యలహంకలోని అవలహళ్లి అటవీ ప్రాంతం, ఉత్తర బెంగళూరులోని హెన్నూర్ వెదురు అడవి పరిశీలనలో ఉన్నాయి. వీటిలో రెండు ప్రాంతాలను ఎంపిక చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. బెంగళూరు రియల్ ఎస్టేట్.. ఐదేళ్లలో ఇల్లు కట్టకపోతే ప్లాట్లు వెనక్కి.. కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం.. కేంద్ర రక్షణ శాఖ అనుమతి కోసం ఇప్పటికే లేఖ రాశానని, త్వరలోనే రక్షణ శాఖ మంత్రిని కలిసి దీనిపై చర్చిస్తానని డీకే శివకుమార్ తెలిపారు. ఈ మూడు భారీ బొటానికల్ గార్డెన్‌ల ప్రాజెక్టును చేపట్టేందుకు మూడు కీలక సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. బెంగళూరు పరిపాలన కోసం కొత్తగా ఏర్పాటు చేసిన గ్రేటర్ బెంగళూరు అథారిటీ, బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేయనుండటం గమనార్హం. భారతదేశ ఐటీ హబ్‌గా ఉన్న బెంగళూరులో మౌలిక సదుపాయాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. దీంతో ఇది నివాసయోగ్యమైన నగరం కాదనే అభిప్రాయం బలపడుతోంది. ఈ అభిప్రాయాన్ని మార్చేందుకు కర్ణాటక ప్రభుత్వం నడుం బిగించింది. రాబోయే 5-10 ఏళ్లలో నగరాన్ని సమూలంగా మార్చేందుకు అనేక ప్రాజెక్టులను ప్లాన్ చేస్తోంది. దీనికోసం పరిపాలనాపరమైన మార్పులు కూడా తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే బెంగళూరుకు 'గార్డెన్ సిటీ' అనే పేరును తిరిగి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ 3 కొత్త పార్కుల ఏర్పాటు అందులో మొదటి అడుగు. నగరానికి ఊపిరితిత్తుల్లా పనిచేస్తూ, గాలిని శుభ్రపరిచేవి ఈ పార్కులే. ఇప్పుడు కొత్తగా మరో మూడు పార్కులు అందుబాటులోకి వస్తే, నగరం యొక్క నివాసయోగ్యత మరింత పెరుగుతుంది. ఇది నగరం యొక్క దీర్ఘకాలిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అంచనా వేస్తున్నారు.

# విజయవాడ మెట్రోపై కీలక అప్‌డేట్ పనులు ఎప్పటి నుంచి ప్రారంభమంటే



విజయవాడలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడానికి ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు భారీగా ఖర్చు కానుంది. మొదటి దశకే దాదాపు రూ.11 వేల కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మెట్రో రైల్ ప్రాజెక్టు సంబంధించి రెండు మార్గాల్లో ట్రాక్ నిర్మించాలని నిర్ణయించారు. తొలి దశ పనులను పనులు చేపట్టేందుకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అధికారులు భూ సేకరణపై దృష్టి సారించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భూ సేకరణ కొనసాగుతున్నట్లు తెలిసింది.అధికారులు కేసరపల్లి, గన్నవరం ప్రాంతాలలో పర్యటించి భూసేకరణ ప్రక్రియపై భూ నిర్వాసితులతో చర్చలు జరుపుతున్నారు. తొలి దశలో 38.40కిలోమీటర్ల మేర లైట్ రైల్ ట్రాన్సిట్ వ్యవస్థని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా కారిడార్ వన్ లో గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వరకు ఒక కారిడార్, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు మరో కారిడార్ కు ప్లాన్ చేశారు. ఇందులో మొదటి కారిడారులో 25.9కిలోమీటర్ల నిర్మాణం చేయనుండగా.. రెండో లో 12.5కిలోమీటర్ల మేర కారిడార్ నిర్మించనున్నారు. విశాఖను టార్గెట్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు.. రూ. 9 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు బిగ్ స్కెచ్.. మెట్రో రైలు రెండు కారిడార్లు నిర్మించడానికి సుమారు 91 ఎకరాల భూమి అవసరం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు రెవెన్యూ అధికారులతో భూసేకరణ సంబంధించి ఇప్పటికే మాట్లాడారు. ఈ రెండు కారిడార్లలో దాదాపు 34 మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. కేసరపల్లి వద్ద మెట్రో రైలు డిపో నిర్మించనున్నారు. 34 మెట్రో స్టేషన్లు, మెట్రో రైలు డిపోకు ఎక్కువ భూములు అవసరం పడతాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూములు మినహాయించి.. ప్రైవేటు స్థలాలను గుర్తించి భూ సేకరణ నోటిఫికేషన్ విడుదల చేయడానికి రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్వరలో భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. భూ సేకరణ పూర్తి అయిన వెంటనే మెట్రో రైలు ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయి. అయితే భారీ రద్దీలేని విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మిస్తే ఆదాయం వస్తుందా రాదా అనే దానిపై కూడా చర్చ జరగాలని కొందరు చెబుతున్నారు. పెద్ద నగరమైన హైదరాబాద్ లోనే మెట్రోకు నష్టాలు వస్తున్నాయి. అలాంటి విజయవాడలో మెట్రో వర్కవుట్ అవుతుందా అని ప్రశ్నిస్తున్నారు. డిస్క్లైమర్ ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# వైజాగ్ గూగుల్ డేటా సెంటర్‌కి బిగ్ షాక్

## పర్యావరణానికి పెను ముప్పు కలిగిస్తోందంటూ కోర్టులో కేసు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాంకేతిక విప్లవానికి బాటలు వేస్తూ టెక్ దిగ్గజం గూగుల్.. దాదాపు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో ఒక భారీ డేటా సెంటర్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతోంది. భారత బిలియనీర్ గౌతమ్ అదానీ గ్రూప్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని.. సుమారు 1,88,000 ఉద్యోగాలు సృష్టిస్తుందని అంచనా వేస్తున్న ఈ ప్రాజెక్ట్ కోసం కొండలను చదును చేసే పనులు ఇప్పటికే వేగంగా సాగుతున్నాయి. అయితే ఈ ప్రాజెక్టు స్థానిక పర్యావరణానికి, వన్యప్రాణులకు తీవ్ర హాని కలిగిస్తుందనే ఆందోళనలతో పాటు. తీవ్రమైన నీటి సంక్షోభానికి దారితీస్తుందన్న నెపంతో తీవ్ర ప్రజా వ్యతిరేకతను, చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం 25 లక్షల జనాభా కలిగిన విశాఖపట్నం నగరానికి రోజువారీ నీటి అవసరం 48.0 కోట్ల లీటర్లు ఉండగా.. సరఫరా కేవలం 41.0 కోట్ల లీటర్లు మాత్రమే అందుతోంది. ఇప్పటికే నగరంలో నీటి రేషనింగ్ సాధారణంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో సర్వర్ల కూలింగ్ కోసం ప్రతిరోజూ మిలియన్ల లీటర్ల నీరు, విద్యుత్తు అవసరమయ్యే ఈ డేటా సెంటర్‌కు 20 ఏళ్ల పాటు 'హామీతో కూడిన' నీటి సరఫరా ఇస్తామని ప్రభుత్వం వెల్లడించడం పట్ల స్థానిక కార్యకర్తలు, పర్యావరణవేత్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము డేటాను తాగలేము అంటూ కార్యకర్తలు, చిన్నారులు ప్లకార్డులతో నిరసనలు తెలుపుతూ ఇంటింటి ప్రచారాలు, బీచ్ నిరసనలకు పిలుపునిచ్చారు. అభివృద్ధినేది ప్రజల జీవనోపాధిని, మౌలిక అవసరాలను దెబ్బతీసేలా ఉండకూడదని గ్రీన్ విశాఖ సంస్థ స్పష్టం చేసింది. గూగుల్ హబ్‌గా విశాఖ.. రూ. 8,730 కోట్ల పెట్టుబడితో 1+ఔ సామర్థ్య గల మెగా డేటా సెంటర్ ఏర్పాటు.. నీటి సమస్యలతో పాటు పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ అంశాలు కూడా ఈ ప్రాజెక్ట్‌ను చట్టపరమైన సవాలు ముందుకు నెట్టాయి. కేవలం 860 మీటర్ల దూరంలో ఉన్న కంబలకొండ వన్యప్రాణుల అభయారణ్యంపై భారీ నిర్మాణాలు, శబ్ద కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. జల్ బిరాదరి వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఆధారంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ ఆగస్టు 24న విచారణకు హాజరు కావాలని కోరింది. అలాగే గ్రామీణ నీటి పథకాల ప్రభావాలను అంచనా వేయకుండా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారంటూ మానవ హక్కుల వేదిక పర్యావరణ న్యాయస్థానంలో మరో మూడు కేసులు దాఖలు చేసింది. ఈ వివాదాలపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. పర్యావరణవేత్తల ఆందోళనలు అసం బద్ధమైనవని, తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని కొట్టిపారేసింది. ప్రైవేట్ ప్రాజెక్ట్ కోసం గ్రామీణ లేదా జలాశయ నీటిని ఉపయోగించబోమని.. అలాగే అభయారణ్యం పరిమితి చట్టపరమైన దూరంలోనే ఉందని తెలిపింది. ఐతే ప్రజాస్వామ్యయుతంగా వచ్చే ప్రజాభిప్రాయాలను స్వీకరించి వాస్తవాల ఆధారంగా న్యాయమైన పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది. మరోవైపు గూగుల్ సంస్థ సైతం స్పందిస్తూ.. తాము స్థానిక చట్టాలకు లోబడి పనిచేస్తామని, నీటి వినియోగాన్ని తగ్గించేందుకు "అధునాతన ఎయిర్ కూలింగ్ టెక్నాలజీని" ఉపయోగిస్తూ పరిసర ప్రాంతాలకు ఇబ్బంది లేని శాంతియుత పొరుగువారిగా ఉంటామని స్పష్టం చేసింది.

# తిరుపతి వెళ్లే ప్రయాణికులకు గుడ్ న్యూస్

## సెప్టెంబర్ 1 నుంచి ఎయిర్ ఇండియా సర్వీస్




తిరుపతి వెళ్లే వారికి ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ గుడ్ న్యూస్ చెప్పింది. తిరుపతికి ఎయిర్ ఇండియా విమానం సర్వీస్ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి ఈ విమాన సర్వీస్ ప్రారంభం కానున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. తిరుపతితో పాటు మరో ఐదు నగరాలకు కొత్త విమాన సర్వీసులు ప్రారంభించనున్నట్లు ఎయిర్ ఇండియా సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ తాజా నెట్‌వర్క్ విస్తరణతో ఈ విమానయాన సంస్థకు 48 దేశీయ, 16 అంతర్జాతీయ విమాన సర్వీసులు నడిపిస్తోంది.ఈ కొత్త గమ్యస్థానాలు చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబై వంటి కీలక మెట్రో కేంద్రాలతో అనుసంధానం అవుతాయని ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈ సర్వీసులతో దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన వ్యాపార, పారిశ్రామిక, సాంస్కృతిక, పర్యాటక కేంద్రాలకు రవాణా మెరుగుపడుతుందని వివరించింది. తిరుపతితో పాటు ఔరంగాబాద్, కోయంబత్తూర్, జామ్‌నగర్, జోధ్‌పూర్, మదురైకు నూతన ఎయిర్ ఇండియా సర్వీసులు 2026 సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్నాయి. విమాన ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడం, తక్కువ ఖర్చులో విమాన సేవలు అందించడం కోసం కొత్త సర్వీసులు ప్రారభిస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. తగ్గిన బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఎలా ఉన్నాయంటే.ఈ 6 నగరాల నుంచి కీలకమైన మెట్రో నగరాలైన చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబైలతో అనుసంధానం ఉంటుందని వివరించింది. ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ప్రస్తుతం 500 రోజు వారీ విమాన సర్వీసులను నడిపిస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ వద్ద 100కు పైగా విమానాలు అందుబాటులో ఉన్నాయి. కాగా తిరుమలకు దేశ నలు మూలల నుంచి భారీగా భక్తులు వెళ్తారు. అయితే తిరుపతి వెళ్లే వారు ఎక్కువగా రోడ్డు మార్గం, రైలు మార్గాల్లో వెళ్తుంటారు. అయిత ఈ మధ్య కాలంలో విమానంలో వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటికే పలు విమానయాన సంస్థలు తిరుపతికి విమాన సర్వీసులు నడుపుతోన్నాయి. సెప్టెంబర్ 1 నుంచి ఎయిర్ ఇండియా విమానం కూడా అందుబాటులోకి వస్తే తిరుపతి వెళ్లే ప్రయాణికులు సులభంగా వెళ్లొచ్చు. హైదరాబాద్ నుంచి కూడా చాలా మంది భక్తులు విమానంలో తిరుపతికి వెళ్తున్నారు. ఇది దృష్టి ఉంచుకుని కొత్త సర్వీసులు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.

డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి..

# ఫోన్ పేలో సరికొత్త ఫీచర్

## మీరు ఇంటి నుంచి ఫిక్స్ డ్ డిపాజిట్ చేయవచ్చు




దేశంలో యూపీఐ పేమెంట్స్ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. అయితే యూపీఐ చెల్లింపులు ఎక్కువ శాతం ఫోన్ పే, గూగుల్ పే, అమెజాన్, భీమ్ యాప్స్ లో చేస్తారు. యూపీఐ యాప్స్ లో అత్యధికంగా ఫోన్ పే వాడుతుంటారు. ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఫోన్ పే అనేక మార్పులు చేసింది. రీఛార్జ్ చేసుకోవడం, డీటీహెచ్, క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించడం, మెట్రో టికెట్ బుక్, ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడం, రుణాలు చెల్లించడం, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే ఆప్షన్లను తీసుకొచ్చింది. అంతే కాదు ఇప్పుడు ఫోన్ పే ద్వారా రుణాలు తీసుకొచ్చు. తాజాగా ఫోన్ పే మరో ఫీచర్ యాడ్ చేసింది. ఫోన్ పేలో రికరింగ్ డిపాజిట్, ఫిక్స్ డ్ డిపాజిట్లు చేసుకునే అవకాశం కల్పిస్తుంది. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల భాగస్వామ్యంతో ఫోన్‌పే తమ యూజర్లకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తోంది. అలాగే శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ భాగస్వామ్యంతో ఓ డిజిటల్ డైలీ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) కూడా ఫేన్ పే తీసుకొచ్చింది. యూపీఐ ఆటోపే ద్వారా రోజుకు రూ.100-1,000 వరకు ఎంతైనా యూజర్లు ఇన్వెస్ట్ చేసుకోవచ్చని గురువారం ఫోన్‌పే ఒక ప్రకటనలో తెలిపింది. మూడేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ అందిస్తున్న స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇవే.ఫిక్స్‌డ్ డిపాజిట్ మార్కెట్‌ప్లేస్, ఫోన్‌పే యాప్‌లోనే పూర్తిగా డిజిటల్ గా అందుబాటులో ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా, భాగస్వామ్య బ్యాంకులలో బుక్ చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లకు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ద్వారా రూ. 5 లక్షల వరకు బీమా ఉంటుందని ఫోన్‌పే తెలిపింది.'డైలీ ఆర్డీ' ప్రోడక్ట్, పునరావృతమయ్యే రోజువారీ కాంట్రిబ్యూషన్లను బ్యాంక్ డిపాజిట్ భద్రతతో కలపడం ద్వారా, చిన్న మొత్తాల ఆటోమేటెడ్ పొదుపును ప్రోత్సహించడానికి రూపొందించారు. వినియోగదారులు ఏడు రోజుల తర్వాత నిధులను విత్‌డ్రా చేసుకోవచ్చు లేదా ఎప్పుడైనా ఆటోపే డిలీట్ చేసుకోవచ్చు. రోజువారీ కాంట్రిబ్యూషన్లు మిస్ అయినందుకు ఈ ప్రోడక్ట్ ఎటువంటి జరిమానాలు లేకుండా 15 రోజుల గ్రేస్ పీరియడ్‌ను కూడా అందిస్తుంది. "మా లక్ష్యం, ఆర్థిక సేవలకు సులభమైన ప్రాప్యతను కల్పించడం ద్వారా ప్రతి భారతీయుడి ఆర్థిక పురోగతిని వేగవంతం చేయడం. మా ఫిక్స్‌డ్ డిపాజిట్ పంపిణీని, డైలీ ఆర్డీ ఉత్పత్తితో పాటు ప్రారంభించడం ఆ దిశగా ఒక ముఖ్యమైన మైలురాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు భారతీయ గృహ పొదుపునకు మూలస్తంభంగా నిలుస్తూ, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నాయి" అని ఫోన్‌పే వైస్ ప్రెసిడెంట్, హెడ్ ఆఫ్ పేమెంట్స్ దీప్ అగర్వాల్ అన్నారు. ఫోన్ పేను 2016లో స్థాపించారు. ఏప్రిల్ 2026 నాటికి తమకు 70 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులు, 5 కోట్లకు పైగా వ్యాపారుల అంగీకార నెట్‌వర్క్ ఉందని కంపెనీ తెలిపింది. డిస్క్లైమర్ ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# గూగుల్ మ్యాప్స్ లో కొత్త ఫీచర్

## మీరు ఇక ఫుడ్ కూడా ఆర్డర్ చేయవచ్చు



గతంలో మనం ఎక్కడికి వెళ్లాలన్నా అడ్రస్ అడుక్కుంటూ వెళ్లేవాళ్లం. ఇందుకు చాలా సమయం పట్టేది. కానీ.. గూగుల్ మ్యాప్స్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలంటే.. లోకేషన్ షేర్ చేయమని చెబుతాం. గూగుల్ మ్యాప్ సాయంతో అడ్రస్ కు చేరుకుంటాం. ఇప్పుడు దాదాపు ప్రతి ఒక్కరి జీవితంలో గూగుల్ మ్యాప్స్ కామన్ అయిపోయింది. కాగా గూగుల్ మ్యామ్స్ అనేక మార్పులు, కొత్త ఫీచర్లు తీసుకొచ్చింది. ఇప్పుడు తాజాగా గూగుల్ మ్యా ప్స్ మరో అడుకు ముందుకేసింది. కేవలం దారి చూపించడమే కాకుండా ఇకపై ఫుడ్ ఆర్డర్, హోటల్ సెర్చ్ వంటివీ గూగుల్ మ్యాప్స్ లో అందుబాటులో ఉన్నాయి. ఆస్క్ మ్యాప్స్ పేరిట కొత్త ఫీచర్లు తీసుకొచ్చినట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో వివరించింది. ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు అక్కడ ఏదైనా తినాలనిపిస్తే వేరేగా రెస్టరంట్ల కోసం వెతికే పని లేకుండా ఆస్క్ మ్యాప్స్‌లోనే ఈ సదుపాయం ఉంది. మీకు బటర్ చికెన్ బిర్యానీ లేదా మిర్చీ భజ్జీ తినాలనిపిస్తే ఒకదాని తర్వాత ఒకటిగా రెస్టారెంట్ల కోసం వెతకడానికి బదులుగా, మీరు కేవలం 'మ్యాప్స్‌ను అడగొచ్చు. ఈ ఏడాది రాణించిన ఫార్మా మ్యూచువల్ ఫండ్లు.. ఈ యాప్, మీరు తినాలని కోరుకుంటున్న వంటకాన్ని అందించే భోజనశాలల కోసం మీ మార్గంలో వెతుకుతుంది. అవి తెరిచి ఉన్నాయో లేదో తనిఖీ చేస్తుంది. అలాగే కావాల్సిన రెస్టరంట్లను వెతకడం, కావాల్సిన వంటకాలను నేరుగా కార్ట్‌కు యాడ్ చేయడం వంటివి ఆస్క్ మ్యాప్స్ లో చేయవచ్చు. ఇదే తరహాలో హోటళ్లు వెతకడం, కాన్సర్టులు, కామెడీ షోలకు టికెట్ బుకింగ్‌కు సంబంధించిన లింకులూ పొందొచ్చని గూగుల్ తెలిపింది. చెక్-ఇన్ చేసిన తర్వాత ఏమి చేయాలో ప్లాన్ చేసుకోవడం కూడా సులభతరం అవుతుందని వివరించింది. ఆస్క్ మ్యాప్స్ మీ ప్రయాణ సమయంలో జరిగే సమీపంలోని పండుగలు, సంగీత కచేరీలు, స్థానిక ఆకర్షణలను, టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి లింక్‌లతో పాటు సిఫార్సు చేయగలదని తెలిపింది. మీ జీమెయిల్‌లో ఉన్న ప్రయాణ వివరాలను (ఫ్లైట్ టికెట్లు, హోటల్ బుకింగ్‌లు) అనుసంధానించుకుని, దానికి తగిన విధంగా ప్రయాణ సూచనలు పొందొచ్చు. గూగుల్ మ్యాప్స్ ఇకపై మీ పాత సంభాషణలనూ కూడా గుర్తుంచుకుంటుందని కంపెనీ తెలిపింది. భారత్‌లో ఇంగ్లిష్‌లోనే కాకుండా హిందీలోనూ ఆస్క్ మ్యాప్స్‌లో ప్రశ్నలు అడిగి హోటళ్లు, రెస్టారెంట్లు, పర్యాటక ప్రాంతాల వివరాలు తెలుసుకోవచ్చని కంపెనీ వివరించింది. భారత్, అమెరికా సహా 150కి పైగా దేశాల్లో ఈ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# క్షమాపణ చెప్పిన మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్




మెటా ప్లాట్‌ఫారమ్‌లో చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ డీప్‌ఫేక్‌లపై మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ విచారం వ్యక్తం చేశారు. మెటా గ్లోబల్ టీమ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ మధ్య బుధవారం చర్చల తర్వాత మెటా నుంచి ఈ ప్రకటన వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన పోస్ట్‌ను ఫేస్‌బుక్ తొలగించడంపై ప్రభుత్వం ఇటీవల కంపెనీకి సమన్లు పంపిన సంగతి తెలిసిందే. బుధవారం గ్లోబల్ అఫైర్స్ అధికారి జోయెల్ కప్లాన్‌తో సహా మెటా ప్రతినిధులు అశ్విని వైష్ణవ్ ను కలిశారు. ఐటి సెక్రటరీ ఎస్.కృష్ణన్‌తో కూడా ప్రతినిధి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది.ఇన్‌స్టాగ్రామ్‌లో చెల్లింపు ప్రకటనలలో జూదావి ఉండటంపై సోషల్ మీడియా దిగ్గజంపై కేంద్ర మండిపడింది. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరుతూ గత నెలలో ప్రభుత్వం మెటాకు నోటీసు జారీ చేసింది. ప్రపంచంలోని అతిపెద్ద టెక్నాలజీ కంపెనీలలో ఒకటిగా, ఇలాంటి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి మెటా సాంకేతిక సామర్థ్యాలను కలిగి ఉండాలని ఐటీ కార్యదర్శి కృష్ణన్ అన్నారు. ప్లాట్‌ఫారమ్‌లు తప్పనిసరిగా భారతీయ చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. బదులు ఈ ఉద్యోగాలను నమ్ముకోండి.. మెటాలో 8 వేల మందిని పీకేసిన తర్వాత జుకర్ బర్గ్ సంచలన వ్యాఖ్యలు.భారతదేశ యువతను ఉద్దేశించి పరీక్ష పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ పీఎం మోదీ పోస్ట్‌ను పరిమితం చేయడంపై ప్రశ్నించారు. మెటా ఈ సంఘటనను సాంకేతిక లోపంగా అభివర్ణించి క్షమాపణలు కోరింది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ వివరణ సరిపోదని స్పష్టం చేసింది. ప్రధానమంత్రి మోదీ, ఇతర ప్రముఖ ఖాతాల నుంచి వచ్చే పోస్ట్‌లు ప్లాట్‌ఫారమ్‌లో మెరుగైన పరిశీలనకు లోనవుతాయని మెటా పేర్కొంది. ఇందులో సీనియర్ కంపెనీ అధికారుల సమీక్షలు బహుళ స్థాయిలలో ఉంటాయని మెటా ఐటీ మంత్రిత్వ శాఖకు తెలియజేసింది. ప్రధానమంత్రి పోస్ట్ చేసిన కంటెంట్, ఇతర ఉన్నత స్థాయి ఖాతాల కోసం జూలై 28న ప్రవేశపెట్టిన అదనపు, కఠినమైన భద్రతల వివరాలను కూడా కంపెనీ షేర్ చేసింది. మోదీ జూలై 23 ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో వీడియో పోస్ట్ చేశారు. యువకులతో కనెక్ట్ అవ్వడానికి, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ నిబద్ధతను హైలైట్ చేస్తూ మోదీ వీడియో షేర్ చేశారు.

వార్త వేకువ


సోమవారం 10 - 08 - 2026



# ఆసుపత్రి పాలైన అవికా గోర్

## 104 డిగ్రీల జ్వరంలోనూ షూటింగ్ చేసిన 'చిన్నారి పెళ్లికూతురు'

టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో అలరించిన 'బాలికా వధు' (చిన్నారి పెళ్లికూతురు) ఫేమ్ అవికా గోర్ ప్రస్తుతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆమె ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అవికా గోర్ భర్త మిలింద్ చంద్వానీ సోషల్ మీడియా వేదికగా ఆమె ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు. గత ఐదు రోజులుగా ఆమె ఏకంగా 104 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నప్పటికీ, షూటింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తన వృత్తిపై ఉన్న అంకితభావాన్ని చాటుకున్నారు. నిర్మాతలకు నష్టం జరగకూడదనే ఆలోచనతో ఆమె తీవ్ర అనారోగ్యంలోనూ షూటింగ్‌లలో పాల్గొనడమే కాకుండా, ఒక యాడ్ షూట్ కోసం ఢిల్లీకి కూడా ప్రయాణించారు. అయితే నీరసం మరియు జ్వరం మరింత పెరగడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఆమె నటించిన సరికొత్త హిందీ మ్యూజిక్ ఆల్బమ్ 'బుఖార్' (జ్వరం) విడుదలైన రోజే ఆమె నిజంగానే జ్వరంతో ఆసుపత్రిపాలవడం గమనార్హం. ఆసుపత్రి మంచంపై నుంచే తన పాట విడుదలైన విషయాన్ని అభిమానులతో పంచుకున్న ఆమె, తన ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతోందని, డెంగ్యూ ప్రభావం చాలా తీవ్రంగా ఉందని పేర్కొంటూ విక్టరీ సింబల్ చూపించారు. బాలనటిగా కెరీర్ ప్రారంభించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్ త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.



# కొరియన్ కనకరాజు'.. ఫస్ట్‌డే కలెక్షన్స్ ఎంతంటే..

చాలా రోజుల తర్వాత మెగాహీరో వరుణ్ తేజ్ డీసెంట్ హిట్ కొట్టాడు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. నిన్న(ఆగస్ట్ 7) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి..తొలి రోజు మిశ్రమ స్పందన లభించింది. కథగా చూస్తే ఈ హారర్ కామెడీ రొటీన్ అయినప్పటికీ.. కామెడీ సీన్లు వర్కౌట్ అయ్యాయని పలు వెబ్‌సైట్లు తమ రివ్యూల్లో పేర్కొన్నాయి. అయితే టాక్‌తో సంబంధం లేకుండా తొలి రోజు ఈ చిత్రం భారీ వసూళ్లనే సాధించింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 10.20 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మధ్యకాలంలో వరుణ్ నటించిన చిత్రాలేవి ఫస్ట్‌డే ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేదనే చెప్పాలి. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రితికా నాయర్ హీరోయిన్‌గా నటించింది. సత్య, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.

# రవితేజ 'ఇరుముడి' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

## భీమవరంలో గ్రాండ్‌గా రిలీజ్!




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై బజ్ క్రియేట్ చేసిన మేకర్స్.. ఇప్పుడు అతిపెద్ద ప్రమోషనల్ అప్‌డేట్‌కు సిద్ధమయ్యారు. అదే 'ఇరుముడి' థియేట్రికల్ ట్రైలర్. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 12న 'ఇరుముడి' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్‌కు కేవలం కొద్ది రోజుల ముందు ఆగస్టు 12న ట్రైలర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# నాని--సుజీత్ 'బ్లడీ రోమియో'లో హీరోయిన్‌గా లెనిన్ బ్యూటీ

**మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్?**

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సెన్సేషనల్ డైరెక్టర్ సుజీత్‌తో కలిసి ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నారు. ఇప్పటికే 'ఓజీ'తో తన మార్క్ చూపించిన సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనుంది. ఇప్పటివరకు ఈ సినిమాలో నాని సరసన ఎవరు హీరోయిన్‌గా నటించనున్నారనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేను ఈ ప్రాజెక్ట్ కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. దర్శకుడు సుజీత్, నిర్మాతలు ఇప్పటికే భాగ్యశ్రీతో చర్చలు జరిపినట్లు, కథతో పాటు తన పాత్ర నచ్చడంతో ఆమె కూడా ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్', రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలుకా' వంటి చిత్రాల్లో నటించి తన పరిధిని పెంచుకున్నారు.ఇక అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' సినిమాతో భాగ్యశ్రీ బోర్సేకు మరింత క్రేజ్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పాటు, సినిమా విజయం ఆమెకు వరుస అవకాశాలు తెచ్చిపెడుతోంది. ఒకవైపు వరుస విజయాలతో నాని మంచి ఫామ్‌లో ఉండగా.. మరోవైపు 'ఓజీ'తో సుజీత్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఇద్దరి కలయికలో 'బ్లడీ రోమియో' తెరకెక్కనుండటంతో సినిమాపై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారన్న వార్త నిజమైతే నాని--భాగ్యశ్రీ జోడీకి ఇదొక కొత్త కాంబినేషన్ కానుంది.



PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314